వేంకటకృష్ణశాస్త్రి, ములుకుట్ల

చిద్విలాస బ్రహ్మానందాభ్యుదయము

Tenali, 1910

Record no. 262

Vēṅkaṭakṛṣṇaśāstri, Mulukuṭla.

Cidvilāsa

brahmānandābhyudayamu

Tenali, 1910

Record no. 262

SUNDARAYYA VIGNANA KENDRAM

1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

వేంకటకృష్ణశాస్త్రి, ములుకుట్ల.

చిద్విలాస బ్రహ్మానందాభ్యుదయము / ఇది ములుకుట్ల వేంకటకృష్ణశాస్త్రిచే విరచితము.- Tenali : Seethavilasa Press, 1910.

(2), iii, 59 p. ;20 cm.

Record no. 262

Vēṅkaṭakṛṣṇaśāstri, Mulukuṭla.

Cidvilāsa brahmānandābhyudayamu / idi Mulukuṭla Vēṅkaṭakṛṣṇaśāstricē viracitamu.- Tenali : Seethavilasa Press, 1910.

(2), iii, 59 p. ;20 cm.

Record no. 262

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB Date filming began:

శ్రీరస్తు.

SRE[illegible]
CH[illegible]VILASA
[illegible]MANANDABHYUDAYAM

[illegible]

ఇది

[illegible]

[illegible]

[illegible]

[illegible]

PRINTED AT S[illegible]AVILASA PRESS,
TENALI.

 1910. Price 6 As.

[illegible]

శ్రీరస్తు.

శ్రీ చిద్విలాస బ్రహ్మానందాభ్యుదయము

ఇది

శతావధాని

ములుకుట్ల వేంకటకృష్ణశాస్త్రిచే

రచియింపఁబడి

మ॥ రా॥ శ్రీ వీరవల్లి అయ్యావార్లగారి ద్రవ్యసహాయమువలన

తెనాలి, సీతావిలాసముద్రాక్షరశాలయందు.

జేతప్రూడ జోగిసూర్యప్రకాశరావుగారిచే,

ముద్రింపఁబడియె.

మొదటికూర్పు

1000 ప్రతులు.

వెల రు 0-6-0. 1910

శోధనపత్రము.

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.
ii	7	కరము	కరణము
”	22	గణుఁడు	గుణుఁడు
2	1	నట్టిమా	నసతీమ
”	8	్రణాంక	ణాంక
3	3	సజ్ఞాలెశ	సద్జ్ఞానలేశ
”	11	పలుకుగువారు	పలుకువారు
5	18	శ్రగ్ధాను	శ్రద్ధాను
”	21	సుందము	సుందరము
8	3	దేవీ	దేవి
”	17	నెడ	విభునెడ
”	23	మెనిజ	నిజమై
9	4	కుండ-వేరు	కుండ వేరు
15	17	మోముల	మోములు
”	”	యేమియు	యేనియు
”	22	కుంభనీ	కుంభినీ
16	16	సనం	వనం
”	23	పిర	చిర
17	1	రాజ్య	రాజ్యము
18	1	శుక్లలస	పాలుస
”	2	బూన్చి	నుంచి
19	16	నిర్ణము	నిర్ణయము
20	15	సంతటు	సంతటి
”	23	ముద్దలా	తిత్తులా
21	22	తవ	తన
24	11	జొంకి	బొంకి
”	15	స్థాపము	స్థాపనము
33	15	వివేకుఁడు	మహామోహుఁడు
”	18	విద్యలు	మిద్దెలు
34	7	యో	యోగిని
”	10	యుంచగ	యుంపఁగ
”	16	దిక్క	ధిక్క
”	23	సువిద	కామిమలగు సువిద
35	14	కారాకు	కారకు
36	19	గట్టిగ	గట్టఁగ
40	1	బ్రాంతి	భ్రాంతి
”	17	చేతికిచ్చు	చేతికివచ్చు
”	20	యొకని	యొసక
44	14	మోహెలకు లమె	మోహాకులు లె
”	16	భవుల	భవుని
48	1	తంబునగాంచి	తంబునుగొల్చి
”	14	పెట్టడు	పెట్టెడు
49	6	మొంకున్న	మొందకున్న
”	9	నికేమే	నిజమే
52	3	ధన్యనై	ధన్యనైతి
53	7	డవె	డవై
”	27	డీందంగ	డిందంగ
55	4	యుండుట మూర్తిత్ర యుండవీవె	యగుటన్ మూర్తిత్ర యంచవీవె
56	8	జోవు	బోవు
58	2	జోత్యి	జ్యోతి
”	18	దాయకు “ఏలనన” అనుచో	దాయకునకు “ఏలయనన్న అని యుండవలయు

శ్రీరస్తు.

విజ్ఞాపనము.

ఆర్యులారా! నే నీగ్రంథమును వ్రాయుటకుఁ గారణ మితర వేదాంత గ్రంథములవలె శ్రావ్యముగ నుండుననియుఁగాదు. వానివలె వ్రాయఁగలవాఁడ ననియుఁగాదు. నేను కొన్నిరోజుల క్రిందట శ్రీకృష్ణమిశ్రవిరచితమగు ప్రబోధచంద్రోదయమును జదువుటచే వేదాంతవిషయమును గథారూపముగ వ్రాయవలయునను కోరికను మరల్పఁజాలక హరికథారూపముగా నున్నచోఁ బండిత పామరుల కనుకూలముగా నుండునని తలఁచి యిట్లు వ్రాసినాఁడ. కొందరి కిందలిపరమార్థము తెలియకున్నను బ్రస్తుత కథాంశ మెఱిఁగినచో దానిఁగూడఁ దెలియవచ్చునని నాయభిప్రాయము. వక్తలకు శ్రోతలకు నుత్సాహము గలిగించునని తలఁచి మంజరీ కీర్తనల నుంచితిని. ఈమంజరులకే తోహరలనియుఁ బేరు. మనోవృత్తులగు కామక్రోధాదులు కథాంశము లౌటచేఁ బేర్లు మార్చినచోఁ దెలిసికొనుట కష్టము గాన వాడుకపేర్లనే యుంచితిని. ఇదియంతయు నద్వైతమతమున కనుకూలముగా నుండును గాన నాకుఁ గలిగిన యత్కించిదనుభవజ్ఞానముతోఁ గొన్ని మార్పులు చేసి కథ నిట్లు ముగించితి. హరికథగావున చిన్నదిగా నుండవలయునని యెంచి గ్రంథబాహుళ్యము లేకుండునట్లు మిగుల సులభముగా వ్రాసితి. కొన్ని స్థలములయందున నర్థసౌలభ్యంబునకై యథానుస్వారాదుల వదలితిని. కీర్తనలుండుటచేఁ బేలవమనితలంపక దయాళులై గుణగ్రహణపారీణులు నన్నుమన్నించెదరుగాక యని ప్రార్థించుచున్నాఁడ.

ఇట్లు విద్వజ్జనవిధేయుఁడు,

శతావధాని ములుకుట్ల వేంకటకృష్ణశాస్త్రి.

శ్రీ ర స్తు.

శివాయగురవేనమః.

శ్లో॥ యశ్శివో నామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా।
తయో స్సంస్మరణా త్పుంసాం సర్వతో జయమంగళం॥

శా॥ శ్రీరాముల్ నిజదాసకార్యరచనా ♦ శీలుల్ జగన్నాథు నా
త్మారాముం గరుణాపయోనిధి మదీ ♦ యగ్రంథముద్రాపణా
ధారోదారున కయ్యవారికి సుపు ♦ త్రశ్రీల నర్పించు న
ట్లారూఢిం గొనియాడి తెల్పెద తదీ ♦ యంబైనవంశావళిన్॥

ఉ॥ శ్రీకర లోక సర్జన ధు ♦ రీణ చతుర్ముఖ పాదసంభవ
ప్రాకటవంశమందు నను ♦ భాసిలు కమ్మకులంబునన్ గుణా
స్తోకుఁడు వీరవల్లికుల ♦ దుగ్ధపయోధిసుధాకరుండు సు
శ్రీకలితుండు ధాత్రి విల ♦ సిల్లెను వీరయనాఁ బ్రసిద్ధుఁడై॥

మ॥ విమలాత్ముండగు వీరయాఖ్యుఁడు మహా ♦ విశ్వాసశాంతాత్మన
త్యమలశ్రీకలితన్ సుధర్మమతి న ♦ త్యానందసంధాయినిన్
రమణాఖ్యాంగనఁ బెండ్లియాడి ఘనహ ♦ ర్షస్వాంతుఁడై నీతిస
త్త్వములం దాతయ శేషయాఖ్యులమలిం ♦ దాఁగాంచె సత్పుత్రులన్॥

సీ॥ పండితోత్తముల కా ♦ పాదింప హర్షంబు
మించి గృహాళిఁ గ ♦ ట్టించి యిచ్చె
నిసుమైన శ్రమనొంద ♦ నీక బుణస్థుల
భవనంబులందు దీ ♦ పములు నిల్పె
లోపంబనుట కల ♦ లోననైనను లేక
ధనము వేలకువేలు ♦ దాగణించె

దానధర్మములం జ ♦ దారగుణాఢ్యుఁడై
వంశమునందున ♦ వన్నెకెక్కె
గీ॥ సత్యవాక్యమునందుఁ బ్ర ♦ శస్తిఁ గాంచె
కనికరముగలవాఁడంచు ♦ ఘనత కెక్కె
న్యాయవర్తనశీలుఁడై ♦ యలరుచుండె
శేషయాఖ్యుండు భాగ్య సం ♦ శ్లిష్టుఁడగుచు॥

గీ॥ జగతి కరమునంశాబ్ధి ♦ చంద్రుఁడైన
శంకరయ్యకు బుచ్చమ ♦ జలజముఖికి
నధికముద మావహిలఁజేయు ♦ నట్టిపుత్రి
వీరమాఖ్యను శేషయ ♦ బెండ్లియాడె॥

సీ॥ పొలుపుమీరంగనే ♦ పొలఁతి బుట్టినయింట
శ్రీదేవి నాట్యంబు ♦ సేయుచుండు
ననవరతంబునే ♦ యతివ జొచ్చినయింట
భోగభాగ్యంబులు ♦ పొరలుచుండు
పరగ నేనెనబోఁడి ♦ పాదంబు మోపిన
గోష్ఠంబు పశువృద్ధి ♦ కుదిరి యుండు
నెల్లచందంబుల ♦ నేభామిని యదృష్ట
శాలినియై సంత ♦ సమున నుండు
గీ॥ నట్టి వీరమాఖ్య ♦ యందు శేషయ్యకుఁ
బుట్టి రాత్మజులునుఁ ♦ బుత్రుఁడొకఁడు
జలధిమధ్యమందుఁ ♦ జంద్రుని కైవడి
నయ్యవారనంగ ♦ నమలగుణుఁడు॥

క॥ ధనవంతుఁడు గుణవంతుఁడు
ననుపమ కేదార వంశుఁ ♦ డై యాశ్రితులౌ
జనులకుఁ దగునుపకారము ♦
లొనరించుచు సత్యనీతి ♦ యుక్తుం డగుచున్॥

గీ॥ మేనమామయు సుగుణస ♦ మేతుఁడైన
యట్టి కరణము వెంచయ్య ♦ కాత్మజాత
యైన వెంకమ మఱియు రం ♦ గమ్మ యనఁగ
వెలయు నిద్దఱఁ బత్నులఁ ♦ బెండ్లియాడె।

సీ॥ కట్టించె నేదయా ♦ కలితుండు పశువుల కై
పానార్థముగను కూ ♦ పంబు నొకటి
వేయించె నేజుబ ♦ [illegible]
[illegible] ♦ తర్పణముల
నిప్పించె నేసత్య ♦ [illegible] సర్వవిప్ర
తతికి ధాత్రీ దయా ♦ దానములను
వహియించె నైశార్య ♦ వంతుండు వైభవా
కలితమౌ గ్రామాధి ♦ కారపదము

గీ॥ కోపమను మాట నెవ్వరి ♦ కొఱకు నీక
నాస్తి యనుమాట నోటను ♦ నంగనీక
సర్వజనులను సమముగ ♦ [illegible]
వెలసె వెలయుచునున్నాఁడు ♦ వెలయఁగలఁడు

మ॥ ప్రకటానూనగుణక్రియాకలితుఁడై ♦ భాసిల్లి [illegible]
రికి దీర్ఘాయువు భోగ సంపద [illegible] ♦ శ్రేణిక్ [illegible]
పుత్రకులం బౌత్రుల [illegible] గోవిభవము ♦ [illegible] ప్రమోదంబున
నకలంకంబుగనిచ్చి బ్రోవుత శివుం ♦ డాచంద్రతారార్కముల్॥

శ్రీరస్తు.

శ్రీరామచంద్ర గురు పరబ్రహ్మణే నమః.

శ్రీ చిద్విలాస బ్రహ్మానందాభ్యుదయము.

శ్లో॥ యస్య స్మరణమాత్రేణ వాగ్విభూతి ర్విజృంభతే ।
మోహాంధకారవిచ్ఛేత్తారం తం వందే శివ మద్వయం॥

శా॥ శ్రీమంతుండగు సాంబసదాశివు మదిన్ ♦ సేవించి కీర్తించి వి
ద్యామూలాత్మిక యౌ సరస్వతి సదా ♦ ధ్యానించి విఘ్నాచల
స్తోమేంద్రు [illegible] సుకవులన్ ♦ [illegible] గావించి నా
త్మారామాత్ములౌ సద్గురూత్తముల నా ♦ త్మన్ గొల్తు మో
క్షార్థినై॥

సీ॥ వసుధ సన్ముల [illegible] ♦ వంశాబ్ధిచంద్రుఁడౌ
చంద్రయామాత్యుండు దివ్య జన్మశాలి
శంకరాధిష్ఠిత ♦ శాంత మానసుఁడగు
శంకరశాస్త్రి యే ♦ సరసులింద్ర
అన్నపూర్ణా పూజ ♦ నాన కీర్తిచిత్రయౌ
వెంకమాంబిక యోప ♦ విత్రుజనని
పితలుగు నానంద ♦ స్వామి రామబ్రహ్మ
పూజ్య వేదీరుని ♦ పూర్వభవులు

గీ॥ పిచ్చమాంబ యనఁగఁ ♦ జేరొందు నట్టిమా
తల్లి యేమహాత్మ్యు ♦ ధర్మపత్ని
యాత్మవేత్త యైన ♦ యట్టి కృష్ణబ్రహ్మ
శాస్త్రి యొప్పు మాకు ♦ జనకుఁడగుచు॥

ఉ॥ శంకరభక్తుఁడై సగుణ ♦ శాలికి నా ద్విజరాజమౌళికిన్
శంకరశాస్త్రినాఁ బ్రథమ ♦ నందనుఁ డుద్భవమందె నాత్మజ
త్వాంకితభవ్యమానసుఁడు ♦ వ్యాకరణాదికళాప్రవర్తియే
ప్రాంకసుకీర్తి దివ్యసుగు ♦ ణాన్వితమూర్తియునై చెలంగుచున్॥

గీ॥ నేను రెండవకొమరుఁడ ♦ నిఖిలబుధవి
ధేయుఁడ మహాత్మభక్తుఁడ ♦ ధీరవిలస
దమలకారుణ్యపాత్రశ ♦ తావధాన
కరుఁడ వేంకటకృష్ణాఖ్యుఁ ♦ బరగువాఁడ॥

క॥ మది గుడుగ సదానంద
ప్రదుఁడగు పరమేశుకరుణ ♦ బ్రహ్మానందా
భ్యుదయ మొనర్చి సదాశివ
పదముల కర్పించువాఁడ ♦ భక్తి దలిర్పన్॥

నాటకురంజిరాగము—రూపకతాళము.

కాలమహిమయేమోయిదిగనుఁడీ ॥కాల॥ చాలశ్రమల బెట్టెడియీ ।
సంసారంబున మునుగుచు । పోలరానిదుఃఖమ్ముల-బొందుచు నవిసుఖ
ములనుచు = ల్రీలబట్టుపురుగు తంతు - జాలముల్లియందు జిక్కు-
పోలిక దుష్కర్మంబుల - బోలియుచుంద్రు జను లయయో ॥కాల॥
ఉదయమునను నిదురలేచి - యుదరపోషణార్థులగుచు । పదపడి
తామెన్నెన్నియొ - పాటులబడుచు = తుద మొదలును లేని సక

దుఃఖము లన్ను బొందుదురా । సదసుని భజియించి నిత్య - సౌఖ్య
ము నొందగ జాలక ॥కాల॥

సీ॥ శాస్త్రముల్ నేర్చి స ♦ ద్జ్ఞాలేశములేక
విద్యామదంబుచే ♦ వెలయువారు
దానధర్మములేక ♦ ధనములనార్జించి
యుప్పొంగి గర్వించు ♦ చుండువారు
సధికారములనొంది ♦ యంధబధిరులట్లు
కన్నుమిన్నెఱుఁగక ♦ యున్నవారు
చేయఁగఁదగుదాన్ని ♦ జేయక చేయంగఁ
దగనిదానిని జేయ ♦ దలఁచువారు

గీ॥ బహువిధమతంబులను గూర్చి ♦ పలుకరువారు
నేది యెట్టిదొ తెలియక ♦ యెన్నఁగువారు
తెలియఁదగుదానిఁ దెలియక ♦ తెలుపువారు
నహహ కలికాలమహిమ మే ♦ మనఁగ వచ్చు

వ॥ అనునట్లు కలికాల మిట్లున్నదిగదా. కావున సోహితులారా! ఎల్లప్రాణులకును సుఖం బవశ్యంబకదా. అట్టిసుఖంబు మనకెట్లబ్బునో దానినే సంపాదింపవలయును. ఈజగంబున మన మొందుచున్న సుఖంబులు సుఖాభాసకంబులై విచారించినచో దుఃఖస్వరూపంబులగుఁగాని సుఖస్వరూపంబు లెంతమాత్రమునుగావు. ఇంతియగాక మనముచూచుచుండువస్తువులెల్లను గొంతకాలములో నశించిపోవుటను మనము చూచుచునే యున్నాము. ఇట్లే యఖిలజగంబును గూడ నశించెడు ననియూహింపనచ్చును. ఇందుకు "యద్దృశ్యంతన్నశ్యం" అను వాక్యమే ప్రమాణము. మ

మఱియు. మనము కోరునఖిలవస్తువులును రాకపూర్వము కొంత దుఃఖమును వచ్చినపిదప కాపాడుకొనుట కొంతదుఃఖమును అవి నశించిన తరువాత మఱికొంతదుఃఖమును గలిగించుచున్నవి. కావున నిట్లీ సంసారమంతయు దుఃఖమయంబు గాని సుఖమయంబు గాదు. మఱియు మనమెట్టిదుఃఖములొందుచున్నను సుఖమునే కోరుచున్నారము. ఎందుచేతననగా. మనము జీవులముగదా. ఈజీవుడు పరమసుఖ స్వరూపుఁడగు పరమేశ్వరుని యంశమగుటచే సుఖమునే కోరుచుండును. ఎట్లన.

మంజరి॥ మన్ను నుండివచ్చు ఘటాదికములు ♦ మన్నుగాక వేరగునే?
మున్ననుభవమొందిన దానినిదా ♦ మనుకొని కోరకయున్నే?
పరునియంశమయినట్టిజీవుఁడా ♦ పరుఁడుగాక వేరగునే?
పరమసుఖానుభవుండై సుఖమే ♦ ర్పడుటను గోరకయున్నే?

అన్నిటికిని పల్లవి॥ బ్రహ్మానందబ్రహ్మానందం ♦ బ్రహ్మానందంబనుడీ
బ్రహ్మానందంబనియనుడీయా ♦ బ్రహ్మముమదిఁగనుఁగొనుడీ॥

వ॥ కావున నట్టిసుఖస్వరూపునకు సూర్యునకు మేఘమువలె నవిద్యావశంబువలన వచ్చిన జీవభ్రాంతి వదలినచో నతఁడు సుఖస్వరూపుఁడేయగును. అట్టిభ్రాంతి వదలుటకుఁ దత్వవిచారణయే మూలము. ఆతత్వము నెఱుఁగుటయే జ్ఞానయోగము. అట్టి యోగముచే జీవన్ముక్తి కలుగును. అట్టి ముక్తినిచ్చుటకీశ్వరుఁడే స్వతంత్రుడు ఇదియే సంసారమును తరించుట అందువలననే.
శ్లో॥ సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ అహం త్వాం సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః॥ అని భగవద్వాక్య మిట్లున్నది మఱియు. తత్వవేత్త పరమేశ్వర స్వరూపుఁడగునని యు పరమపద మొందుననియు నట్టివానికి ప్రతిబంధకములునుండవనియు వేదాంతములుద్ఘోషించుచున్నవి. వినుఁడు.

శ్లో॥ భిద్యతే హృదయగ్రంధిః ఛిద్యంతే సర్వసంశయాః క్షీయంతే చాస్యకర్మాణి తస్మిన్ దృష్టే పరావరే॥ ఇత్యాద్యనేక ప్రమాణంబులు గలవు. ఇవియన్నియు ననుభవ సిద్ధంబులు. గావున మన మట్టిముక్తిని జీవించియుండఁగా సంపాదింపవలెఁగాని, చచ్చి సంపాదించునది యెద్దియు లేదు. అందుకు మనుష్యజన్మమే ముఖ్యముగదా. ఎప్పుడో సాధింపవచ్చు నంటిరేని, దోసిటిలోఁ బోసికొనినజలమువలె మనయాయుర్దాయము క్రమక్రమముగాఁ బోవుచున్నది. మృత్యువాసన్నంబై యున్నది. కావున.

తోడిరాగము-ఆటతాళము.

రండీ-ఇదివి-నుండీ-ఉండెడివస్తువు నరయుడీ - యది - యుండెడిచో లేదో దరియుండీ ॥ పండు వెన్నెలకంటె బరమాహ్లాదము గనుగో - నుండీ - గైకో॥ నుండీ॥ ౧. పోని దెప్పటికిని బోవదు - మఱియు - లేని దెప్పటికిని నిల్వదు॥ ఈనిజమంతయు - హితగురు బోధగ-నుండీ- సుఖప॥ డుండీ॥ ౨.॥ వట్టిమేడిపండీ జగముగా - దీని - పొట్టవిచ్చితె పురుగులుండుగా। పట్టరానిసుఖము - దిట్టడై యుడుగాన- రండీ- శివుగ॥ నుండీ॥

వ॥ కావున నట్టిపగతత్వస్వరూపంబును గథారూపంబుగఁ దెలిపెదఁ గాన శ్రద్ధధానులరై యాకర్ణింపుడు.

కథా ప్రారంభము.

మంజరి॥ శ్రీకరమై లోకాతీతంబై ♦ చెలఁగు సుషుమ్నాపురము
ఏకరూపమై పరమపదంబన ♦ నెసఁగు నధికసుందము
అదిచూచినవారందుఁగలుఁగుసుఖ ♦ మంత యింతయనలేరు

పదములుముగుతత్పురీశానువారి - జగము జూడఁగా రారు॥

పల్లవి॥ బ్రహ్మానందం బ్రహ్మానందం - బ్రహ్మానందాంబునిధి
బ్రహ్మానందాంబునిధిమునుఁడీయా ♦ బ్రహ్మము మదిఁ గనుఁగొనుఁడీ

గీ॥ నాశమును మాటలేని యా ♦ నగరమందుఁ
జిద్విలాస మహాసౌధ ♦ శిఖరమునను
నతుల నిత్య స్వయంప్రకా ♦ శాత్ముఁ డగుచు
వెలయు శ్రీపరమేశ్వ ♦ విభుఁడొకండు॥

జంఝూటిరాగము - ఆదితాళము.

ఆపరమేశ్వరు - నలవియె పొగడఁగ - శ్రీపతికైనను - శేషునకైన॥ సా॥ పర॥ ౧॥ కేవలరూపుఁడు - భావాతీతుఁడు - పావనమానస - భాత్యుఁ డనన్యుఁడు॥ ౨॥ భేదము గాంచఁడు - వాదము లెంచఁడు - ఖేద మోహముల - క్రీడ జరింపఁడు॥

సీ॥ ఎవరేపనిని జేయు ♦ నెఱిఁగియుండునుగాని
తానేపనిని జేయఁ ♦ దారసిలఁడు
పనులు తామేమేమి ♦ సాధించినఁగాని
కనరి తా నెవ్వనిఁ ♦ గదియఁబోఁడు
గుణవంతుఁడని తన్ను ♦ గూర్చి పల్కినఁగాని
తా నేగుణములలోఁ ♦ దగులుకొనఁడు
ఎవ్వారు తనఁ జేరి ♦ నెత్తియాడినఁగాని
యెవ్వరిఁ జేరి తా ♦ నెత్తఁబోఁడు
గీ॥ అతనిఁ బోలినయట్టివాఁ ♦ డతఁడెగాని
యన్యుఁడుగలండనుచుఁ బల్క ♦ నైనరాదు

ఎట్టివాఁడొకొ యాపర ♦ మేశవిభుని
గాంచవలెఁగాని వర్ణింపఁ ♦ గాఁ దరంబె॥

సీ॥ తానేపనిని జేయ ♦ దలఁపకుండునెగాని
యందరిపనికిఁ దా ♦ నవసరంబు
నెవ్వరిఁ జేరి దా ♦ నెత్తకుండునెగాని
యతఁ డందరిఁ జేరి ♦ కవసరంబు
నరయఁ దానెవ్వని మా ♦ టాడకుండునెగాని
యెందరుఁ బల్క దా ♦ నవసరంబు
నన్నపానములఁ దా ♦ నరయకుండునెగాని
యందరుఁ దినఁగఁ దా ♦ నవసరంబు
గీ॥ చూడఁ జూడఁగ నేది కాఁ ♦ గాఁడుగాని
తలఁచి చూడఁగ నంతకుఁ ♦ దానెయగును
మిగిలియున్నాఁడు తాఁ క్రిందు ♦ మీఁదులందు
నాత్మవేత్తలె యెఱుఁగుదు ♦ రతని జాడ॥
గీ॥ అరయ సుఖమునకా? పుట్టి ♦ నట్టియుల్లు
తెలివియా? తనసొమ్మమి ♦ వెలితిలేదు
మృత్యువా? తన్నుఁ జేరదిం ♦ కేమి కొఱఁత
పరమశాంతుఁ డతని భజిం ♦ పంగవలదె॥

మంజరి॥ ఆపరమేశ్వరచక్రవర్తి భా ♦ ర్యామణి మాయ యనంగా
నాపరమేశ్వరశక్తిరూపమై ♦ యలరుఁ దానెప్పుడు. కాగా
పరమేశ్వరుకంటె వేఱుగాదా ♦ ప్రభునకు నన్యము లేమిని
పరమేశ్వరుఁడును గూడను మాయయు నగుచు ♦ బరగుచు
నుండును గాన॥

వ॥ ఆమె జలంబునమాధుర్యంబువలె, వాస్తవదశయందు నాపరమేశ్వరునికంటె వేరుగాక, వ్యవహారదశయందుమాత్రము వేరై యుండును. ఆమాయాదేవీయం దొకచమత్కారంబు గలద దెట్టిదన:—

క॥ తనమాయఁ గననివారలఁ
దనమాయల ముంచుగాని ♦ తననెఱిఁగినచో
ఘనసుఖమిడు నైనను ద
ద్వనితనిజం బెఱుఁగ రెంత ♦ వారలునైనన్॥

మఱియు నొకచిత్రంబుగలదు॥

గీ॥ ప్రాణ మించుకయును లేని ♦ వట్టిమొద్దు
తెలివియొక్కింతయును లేని ♦ తెలివ యయ్యెఁ
బ్రాణివిభుచెంతనుంటచేఁ ♦ బ్రౌఢయయ్యె
స్ఫురదయస్కాంతశిలచెంత ♦ సూదివగిది॥

వ॥ ఇట్లు వ్యావహారికదశయందుమాత్రము పరమేశ్వరునికంటె వేరుగానుండెడి సత్వరజస్తమోగుణాత్మకయగునామె శుద్ధసత్వస్వరూపిణియై శుభ్రవర్ణయై మాయయనెడిపేరుతోఁ జంద్రునివెన్నెలవలె నెడబాయకుండును. ఇట్లుండి॥

మంజరి॥ అద్దమునందునఁ బ్రతిబింబించెడి ♦ యాదీపముచందమునన్
తద్దయు జ్యోతీరూపుండగుపతి ♦ తనలోఁ బ్రతిబింబింపన్
ఆపాపను దనలోఁగైకొని తా ♦ నఖిలశక్తియుతయయ్యెన్
పాపయెట్టిదో యామెయెట్టిదో ♦ పండితులే గనవలయున్॥

గీ॥ పాపమాత్రమె స్వాధీన ♦ పరచుకొనెను
గాని కొనలే దతనిమెనిజ ♦ నరూపు

నాపరాత్పరుఁడును మాయ ♦ యందుఁ బ్రతిఫ
లించెనేగాని కలియఁగా ♦ లేదు వేఱు

హంసధ్వని—ఏకతాళము.

మాయయేసుమా—మాయజేయుపని ॥మాయ॥ పాయకుండ—వేరుభావముగల్పించు॥ ౧ త్రాడుజూడ సర్ప—భ్రాంతి గల్గజేయు—మోడుజూడదొంగ—పొందినట్లుజేయు॥ ౨॥ లేనిదాని నున్న—దానిగానుజూపు—పూనియున్నదాని—లేనియట్లుజూపు॥ ౩॥ ఏకవస్తువున—నేకముగ జూపు—సోకుకష్టమును—సుఖముగజూపు॥

వ॥ ఇట్లుపరమేశ్వరునిపాపనుసంక్రమింపఁజేసికొనుటచే నామాయ సర్వశక్తిరూపయై లక్ష్మీపార్వత్యాదినామంబులఁగొని సర్వజగజ్జననియయ్యె. మాయాప్రతిబింబితుండును సర్వజ్ఞుండై మాయయందుండినను తామరాకునుసీటివలె నామెనుగలయక మాయనువశపరుచుకొని సర్వజగత్కారణుండును సర్వేశ్వరుండును నర్ధనారీశ్వరుండును నై బ్రహ్మవిష్ణ్వాదినామంబులచే వెలుంగుచుండు నంతట

మంజరి॥ అచ్చటయిచ్చట యనుభేదములె ♦ కంతటనిండెనుమాయ
యెచ్చటఁగలమాయను లోఁగొని విభు ♦ డెగసియుండు
నీచాయ

వ॥ పిమ్మట. యామాయ తనమాయాచమత్కారంబుజూపుటకై పరమేశ్వరునిబంధింపఁదలఁచి యాస్వచ్ఛరూపంబుచే సాధ్యుండు గాకుండుటంజేసి తనలో రెండవభాగమై మలినసత్వప్రధానమగు నవిద్యవలన ననేకభేదములుగలశరీరపురంబుల నిర్మించి పరమేశ్వరు నందుబ్రతిబింబింపఁజేసి యాతని వేర్వేర వానియందుబం

ధించి జీవుండనుపేరుబెట్టి, యతనిభోగార్థమై కేవలజడంబగు తనతమోగుణంబుచే జగంబునుగల్పించి, తానీశ్వరునవలన మనోమహారాజనెడిపేరుగలపుత్రునింగని, యాపురంబుననుంచిన నాపుత్రుండు జీవసంబంధమువలనఁ బ్రకాశించుచు, తానే యాపురంబులకురాజై నివృత్తిసహితుండై జీవునకుసుఖకారకుండయ్యును ప్రవృత్తిదుర్బోధలకులోనై జీవునకుభ్రాంతిగల్పించుచు దుఃఖకారకుండయ్యె॥

గీ॥ చిక్కులెన్నిఁటిఁగూర్చినఁ జెడక జీవుఁ
డాత్మతేజమునగుచుండు ♦ నతనికెపుడు
కటకమైనను బంగారు ♦ కాంతిచెడక
కరమునకు నిజదీప్తిని ♦ గలుగఁజేయు॥

వ॥ ఆహా! మాయ యాపరమేశ్వరునెంతకుఁదెచ్చెనో చూచితిరా!॥

ఆరభిరాగము—ఆదితాళము.

సమ్మగాడునారీమణుల - నేవేళనైన - ॥సమ్మ॥ సమ్మదగని వినయమ్ముజూపి - నమ్మింతురు - విభు - నెమ్మనము విలాసమ్ముగలిపి - గలిగింతురు - వలపింతురు - వశులనుగావింతురు ॥సమ్మ॥ ॥౨॥ మంచిమాటలాడి పురుషులమదిగ్రహింతురు - కామించి రతులదేలించి యర్థస్రుక్కింతురు - పగలెంతురు - చింతలదేలింతురు ॥సమ్మ॥ ౩॥ తులువసేతలనధోగతులనుద్రోయింతురు “శివ” తలపులొక్కచో - వలపులొక్కచో - నుంతురు - యెంతైనసాహసింతురింతులెంతలో ॥సమ్మ॥

వ॥ అట్టిమనోమహారాజస్థితిగతులును తచ్చరిత్రంబు నిట్లువిచిత్రంబై వెలసె నెట్లన॥

మంజరి। శీరిసవ్యాంబగుబ్రహ్మసృష్టిలోఁ ♦ జెలఁగుఁగళేబరపురము
ఘోరతరంబగు చిత్రరూపములఁ ♦ బొసఁగు నధికసుందరము
నంతరాంతరంబులుగా మూడై ♦ యలరెడు ప్రాకారములు
వింతవింతలగుపనులఁజెలంగుచు ♦ వెలయు నవద్వారములు

గీ చిన్నదియుఁ బెద్దదియును వి ♦ చిత్రతమము
నిత్యభంగురమును నవి ♦ నిర్మలంబు
నలరుఁ బరమేశ్వరాధీన ♦ మగుచు నెపుడు
ధరణిలోఁ దత్కళేబర ♦ పురవరంబు॥

గీ॥ ఆకళేబరపురమున ♦ కధిపకుండు
మహితపరమేశవిభునకు ♦ మాయయనెడు
నుగునయందు పుడమినకు ♦ పూరకుండు
భ్రాజితుండు మనోమహా ♦ రాజుదసరు॥

శంకరాభరణము-రూపకము.

ఎలుచుండును - ఆవిభు ॥డేలు॥ చాలగ - జాగరూకుడగుచు = లీలతోడజగములెల్ల - బాలుమాలికనుటలేక ॥యేలు॥ ౨ ఆరుణునితురగములకంటె - నతిశయమగువేగంబున - హరిహరవిధిలోకంబుల = కరుగుచు - నొక నిమిషములో నరిమురిగా నేగుదెంచు ॥నేలు॥ ౩॥ అతనియాజ్ఞకొక్కడయినవ్యతిరేకముగానడువడు - శతమఖునంతటివానికి = నతనిగెలువ వశముగాదు-మితములేనిశౌర్యశాలి॥

సీ॥ ఉపకారములుసేయ ♦ నపకారములుసేయ
నతనితోఁబ్రతి యొకం ♦ డైన లేఁడు
ఆచారములసల్ప ♦ నాచారములదల్ప

సతినితోఁ బ్రతియొకం ♦ డైనలేడు
రక్షణంబొనరింప ♦ శిక్షణంబొనరింప
సతినితోఁ బ్రతియొకం ♦ డైనలేడు
దయఁబూను వారిలో ♦ దయలేనివారిలో
సతినితోఁ బ్రతియొకం ♦ డైనలేడు॥

గీ॥ ధైర్యవంతులలో మహా ♦ ధైర్యశాలి
పిఱికివారలకెల్లనుఁ ♦ బెద్దవాఁడు
సతనికాతం డెసరిగాని ♦ యన్యుఁడగునె
యీజగతి నామనోమహా ♦ రాజమణికి॥

మంజరి॥ ఆత్రై[illegible] జగమేలెడియాదొర ♦ కిరువురుపత్నులుగలరు
సత్తములార! నివృత్తిదేవియుఁ బ్ర ♦ వృత్తిదేవి యను
వారు॥

ఉ॥ అందు నివృత్తి యన్సుదతి ♦ యాతనికిన్ మొదలింటిభార్య స
ర్వేందుముఖీమతల్లి స్మరి ♦ యించినమాత్ర సమస్తబంధముల్
గ్రందఁగఁ జేయుతల్లి బుధ ♦ రాజికి నాశములేనిశాశ్వతానంద
మహాపదంబిడు జ ♦ నస్తుతికల్పకవల్లి యారయన్॥

క॥ అతిసూక్ష్మదృష్టులను సం
తతశాంతులనెపుడు తనదు ♦ దర్శనమునశా
శ్వతసుఖులనుజేయును దు
ర్మతులను గనుఁగొనదు తాఁ బ ♦ రాకుననైనన్

మంజరి॥ ఆరమణీమణియందునఁ బుట్టె స ♦ దమలసద్గుణాకరుఁడు
వీరుఁడు విజ్ఞానస్వరూపుఁడు వి ♦ వేకమహారాడ్వరుఁడు
అవివేకజగతీశ్వరుఁడు మతీ ♦ దేవిని సతిగాఁగొని మో

తా వస్తువిచారాదిమంత్రులతోఁ ♦ జగజగమేలుచునుండెన్॥

వ॥ అవివేకమహారాజు ప్రభుత్వంబుసేయుచున్నయెడ—

సీ॥ సత్యవంతులు మహా ♦ సత్త్వసంపన్నులు
పరమార్థవిదులు కృ ♦ పామయాత్మ
లాచారవంతులు ♦ నఖిలవిధిజ్ఞులు
నక్రోధనులు నసూ ♦ యారహితులు
నిష్కాము లింద్రియ ♦ నిగ్రహదక్షులు
నిర్మోహులు లురుతపో ♦ నియతమతులు
సంత్యక్తగర్వులు ♦ సర్వజ్ఞమూర్తులు
మహిత నిస్త్రైగుణ్య ♦ మార్గచరులు॥

గీ॥ దంభశూన్యులనావృత ♦ తత్త్వవిదులు
వీతరాగులు ద్వంద్వభా ♦ వాతిరిక్తు
లందరును బరిపూర్ణులై ♦ యలరుచుందు
రావివేకునిరాజ్యంబు ♦ నందుజనులు॥

వ॥ రెండవభార్యయగు ప్రవృత్తిదేవి—

ఉ॥ ఒక్కొకసారిఁ జూపుఁ బతి ♦ కున్నతలోకములందు సౌఖ్యమొ
క్కొక్కయెడం బ్రమోదము మ ♦ హోద్ధతిసల్పుచునుండు
దుఃఖమొ
క్కొక్కొకవేళఁ గన్పరతి ♦ నొక్కతరిన్ విషయాభిలాషముం
గుప్పించుచు వశ్యఁజేసికొని ♦ గుర్విమ్మరు సర్వగుణాభిరామయై॥

మఱియు.

సీ॥ త్రాటినివైచి స ♦ ర్పంబుగాఁజూపించు
నెవ్వఁ జెంపలుగొట్టి ♦ నవ్వఁజేయు

మఱియుఁ గన్పడుదాని ♦ మటుమాయముగఁ జేయు
లేనిది యున్నట్లు ♦ గానొనర్చు
దుఃఖంబుఁ గూర్చి సం ♦ తోషంబనఁగఁ జేయు
లేకయే యుండిన ♦ లీలఁ దోచు
లోలనై తనశక్తి ♦ లోకెఱుంగఁగనీదు
కలియకయే యుండు ♦ కౌఁగిలించు

గీ॥ నేమి చెప్పుదు లోకమం ♦ దేవ తెన్నైనఁ
జిత్రముల నామె కడ నభ్య ♦ సింపవలయు
ధరణిఁ గవులకుఁ గవుల తా ♦ తలకునైన
నామె మాయల వర్ణింప ♦ నలవియగునె॥

గీ॥ అత్తగారు మాయ ♦ యాకోడలికి మెచ్చి
తనదు మాయనెల్ల ♦ ధారవ్రాసి
తానభేదవృత్తి ♦ తోనుండు నెప్పుడు
నొరులు తననెఱుంగ ♦ కుండునట్టుల॥

మంజ॥ కలనైనఁ బ్రవృత్తినిఁ బాయక యీ ♦ గతి మనోమహారాజు
నలర మహామోహుం డనుసుతుఁ గని ♦ యజ్ఞానాకృతిభాజు.
నాతనయునకు నిజార్జితరాజ్యం ♦ బఖిలంబును నర్పించి
యేతఱి సతిసుతులను విడఁజాలం ♦ డెపుడా మాయల మించి,

సురటరాగము--ఆదితాళము.

కన్నులగనఁడామెన్ ఎపు। డన్నరవిభుడు నివృత్తిదేవిని॥కన్ను॥
౨॥ జ్యేష్ఠభార్యగర్భంబునఁ బుట్టిన। శిష్టులగు వివేకాది తనయులను॥
౩॥ తన్ను తుచ్ఛసుఖములలో దేల్చెడి చిన్నియాలి మాయ దెలియ
జాలక ।౪। చిన్నయాలిబిడ్డల స్వర్గంబుగ నెన్నుచు వారల సన్నల

మెలఁగుచు ॥౫॥ నిదానముగనుండు-వారిసతిగిన-సదానందసౌ-ఖ్యదా
త్రియగు చెలి ॥కన్నుల॥

గీ॥ చండకరుఁ డొంకవిధువని ♦ చందమున మ
నోవిభుండు మహామోహుఁ ♦ డా విధువక
వానిచేష్టల కానంద ♦ భరితుఁడగుచుఁ
జెలిమితో యౌవరాజ్యాభి ♦ షిక్తుఁ జేసె॥

వ॥ అంత మహామోహుండు తలిదండ్రుల క్షణంబైన నెడబాయక రాజ్యాధికారదృప్తుండై కామ,క్రోధ,లోభ,మద,మాత్సర్యాలను మంత్రులను రాజకార్యంబున నియోగించి పారుష్యంబును హింసయు తృష్ణయు దైన్యుండును అనృతుండును అసూయయు దంభుండును పైశున్యుండును చౌర్యుండును ఈర్ష్యయు పరిగ్రహుండును మొదలగు ననుచరులు కృతాంజలులై సేవింప నాస్తికతామహాదేవితోఁ గూడి యజాతశత్రుండై రాజ్యంబు సలుపుచుండె నట్టియెడ.

శహన--రూపకతాళము.

ఏమనదగున హాహా యీమ - హామోహుని రాజ్యగరిమ ॥యే॥
వేమోములగల యహిపతి-యేమియు బొగడంగలేఁడు ।౧॥ జవదా
టని మంత్రివరులు సఫలములగు సాధనములు - నవశూరులు యోధ
వరులు నవ్యనవ్య చమత్కారము ॥యేమన ॥౨॥ తమకు తామే తీర్పరు
లును తమకుతామే నేర్పరులును-తమకెదురను మాటలేక తనరు బంధు
పరివారము ॥యేమన॥

గీ॥ కుంభసీస్థ సకలజంతు ♦ కోటికడుపు
లోనఁ దనవారితో నిద్రఁ ♦ బూనుచుండు

వశుఁడు గాకుండుపాత్రిణి యౌ ♦ వ్వాఁడునను గ్గ
డతని రాజ్యకౌశలము నే ♦ మనఁగవచ్చు॥

చ॥ తనకతిపూజ్యుఁడున్ సవతి ♦ తల్లికిఁ బుత్రుఁడు ధర్మశాలి పా
వనగుణుఁడౌ వివేక నరః ♦ పాలునిఁ దానెనరించు రాజ్యమం
దునఁ బదమూనకుండ నతి ♦ దూరముగా వెడలంగఁజేసెనా
జనపతి మంచివారి కగ ♦ చాట్లగు నీకలికాలమెట్టిదో॥

మంజరి॥ మహితవిభవములఁ గొలువుదీరి య ♦ మ్మహామోహుఁ
డాకశేఖన్
విహిత మంత్రి పరిజనములతో సనె ♦ విశదముగాసుఖలీలన్॥

చక్రవాకము--ఆదితాళము.

మంత్రివరులారా వినుఁడీ॥ రాజ్య-తంత్రవిధంబు నిస్తంద్రతనెతి
గింతు ॥మం॥ ॥౧॥ ఘనబుద్ధికుశలత-గలవారై శత్రు। జనములలో ప-।-
జరుగువృత్తాంతము। వినవలయున్-గన గోనవలయున్-అను-దినమును
దమస్థితి-దెలుప దగదెపుడు ॥౨॥ తగినమాటలతో మో-దము సల్పవ
లెగాని। పగరసేనలకుని-ల్వగనిసుమైనచోటి। య్యగదగదు-చే-ర్పగద
గదు। యె-న్నగగొంచెమిడిసనం-తయు నాక్రమింతురు ॥మం॥

వ॥ ఓహితులారా! నేను పట్టాభిషిక్తుఁడనయిన క్షణమునందే నా
పితామహియగు మాయాదేవి నన్నొంటిగాఁ దనతోడపై నిడు
కొని యొక పరమ రహస్యం బెఱిఁగించె వినుఁడు. అదియెద్ది
యనిన, "వత్సా! మహామోహా! అంత యింత యని నను
డువనలవిగాని సామ్రాజ్యంబు నార్జించి నీకొసంగిన మీతండ్రి
యగు మనోమహారాజు నినువిడువక యెప్పుడును నీకువశుఁ
డయ్యెనేని నీవును పరిజనంబులును స్థిరకాలజీవు లయ్యెదరు.

నీతండ్రి యొకవేళవివేకునివంకఁజూచెనేని నీకురాజ్యనష్టమగుట
యేగాక సూర్యదర్శనమాత్రంబున బంధురాంధకారంబువగిది
నీవంశమునశింపఁగలదు. కావున నీవు సమస్తోపాయంబులచే
తను, నీతండ్రిని వివేకునికంటఁబడకుండునట్లు జేసికొమ్ము. ఆవివే
కుండును తండ్రినివశపరచుకొనుటకై వేచియుండును. గాన నీవు
నుమంత్రులును జాగ్రతగానుండుఁడు నీవుదీర్ఘాయుష్మంతుఁడ
వగుము" అనియానతిచ్చె గావున॥

సీ॥ అవివేకుఁడుమనరాజ్య ♦ మందునడుగు
మోపకవలాయనంబును ♦ బూనునట్లు
వలయునౌద్ధత్యములఁజూప ♦ వలయుమీరు
ముందుత్వరపడుటయె సౌఖ్య ♦ మూలకంబు॥

మఱియునొక్కటి చెప్పెదవినుఁడు॥

మం॥ అవివేకునిప్రభుత్వంబునఁ గల ♦ యట్టిపద్ధతులనెల్లన్
మీవిద్యావైశద్యంబొలయఁగ ♦ మించి యడంచుఁడుచాలన్
ధరణిలోన జరిగెడి వివేకునిమ ♦ తమునకు వ్యతిరేకముగా
మురయుచుమీరిట్యేడఁజనినినమత ♦ మును స్థాపింపుఁడు బాగా॥

ఉ॥ మీరు సమస్తయత్నముల ♦ మేల్కొని యల్లవివేకుసైన్యమున్
జేరఁగనీక సింగములు ♦ జేరిగజంబులఁ జీల్చునట్లుగాఁ
బోరిజయించి మజ్జనకుఁ ♦ బూర్ణసుఖంబులఁదేల్చి సంతతో
దాగు వివేకుఁగాంచనివి ♦ ధంబుగఁ బన్నుఁడుపాయముల్ వడిన్

వ॥ అనినవిని వారలు బరమానందంబునొంది మహామోహున
కిట్లనిరి॥

మ॥ జగతీశా! శిరసావహించి భవదా ♦ జ్ఞన్ సంతతంబున్ మనో

జగతీశుఁ లసదింద్రియాశ్వగణ భా ♦ స్వద్గాఢసంకల్ప సం
స్థగితస్యందనమందుఁ బూన్చి విషయా ♦ స్థానంబులం జూపఁగా
దగఁ నాతండు వివేకునిం దలఁచునే ♦ తా వానిమాటాడునే ?

వ॥ కావున దేవా ! మేమిఁక నరిగి మా ప్రజ్ఞావిశేషంబుచే నశేషజనంబులను మనమతమునవలంబింపఁజేసి వివేకాచారంబు నీటఁగలిపెదము. మా శక్తి నవలోకింతురుగాక. అని వెడలిన తదనంతరంబ॥

క॥ ఈకరణి మహామోహుఁడ
నేకశతాబ్దములు రాజ్య ♦ మేలఁగ జ్ఞానా
స్తోకుఁడగు వివేకుఁడు ని
ద్రాకలన మోహబద్ధుఁ ♦ డై వసియించెన్॥

వ॥ ఇట్లుండ నొక్కనాఁడు మహామోహుండు కుతూహలాయత్తచేతస్కుండై తనసేనానాయకుండగు కలిపురుషుం గాంచి “ఓయీ మీ మీ కార్యంబు లెట్లు జరుగుచున్నవి” యనన తఁడిట్లనియె॥
దేవా: వినుఁడు।

సీ॥ జపతపస్స్వాధ్యాయ ♦ శౌచముఖ్యక్రియా
విధులెల్ల నీటఁగ ♦ లిపించినాను
ధనమబ్బు నెడఁదప్పి ♦ తము లేదనుచు మాంస
విక్రయాదులనుగా ♦ వించినాను
అతిచిత్రమగు వివా ♦ హంబుల నొనగూర్చి
శ్రాద్ధముల్ నలడని ♦ సాటినాను
ఎల్లజాతులవారి ♦ నేకస్థలినిగూర్చి
విందారగింపఁగా ♦ వించినాను
గీ॥ విగ్రహారాధనము విడి ♦ పించితలఁ

గోత్రక్షౌరంబు లోకకొంత ♦ గూర్చినాను
ధర్మశూన్యంబుఁగావించి ♦ తనిసినాను
ఘనమహామోహమాయను ♦ గ్రహమువలన॥

మహామోహుఁడు॥ కలిపురుషా ! మనమిప్పుడు ధర్మాధికారమునందేర్పరచినయమునకుంబనిసంపూర్ణముగానున్నదా ? చెప్పుము

కవి॥ మహారాజరాజా ! ఏమియు నవిజేసెద. ఈయమునకొక్కనికిఁ బనిసాధ్యమగుటలేదు. దేవరవారు మఱియొకయమునింగూడ నియమింపవలయు॥

సీ॥ పాపంబులిన్నని ♦ పాటింపవేయిమొ
గంబుల శేషుఁడోఁ ♦ కడఁడె మేటి
ఇనపముక్కలకాకు ♦ లెనసి చీల్చెడివారిఁ
గని వ్రాయఁగ సహస్ర ♦ కరుఁడె మేటి
నరకబాధల నొందు ♦ దురితాత్ముకుల నొక్క
సారి చుటకుఁ బా ♦ కారిమేటి
పుణ్యమార్గము చెంతఁ ♦ బోక పాపములని
ర్ణము సేయఁగ యమము ♦ నాల్కమేటి॥
గీ॥ ఇన్ని యేటికిఁ గన్గొన ♦ నిప్పుడింద్రుఁ
డేమి పని లేక గురుఁజూచి ♦ యెందుఁ జొత్తు
నేమియౌనని తలఁబట్టి ♦ యేడ్చుచుండె
ఘనమహామోహమాయను ♦ గ్రహమువలన॥

వీ॥ స్వామీ ! యముని బాధ యెట్లున్నను సతని భార్యాపరితాపంబు గనఁజాలకున్నాను॥

సీ॥ మగనితో మాటాడదగుఁ ♦ వీలుగానక

భటసంఘములుపైని ♦ మెటికవిఱుచు
మగనితోఁబవళింపఁ ♦ దగువేళగానక
కరణాలనేవేళ ♦ గదసిట్టు
మగనిఁగంటనుజూడఁ ♦ దగువేళగానక
జీవకోట్లనుజూచి ♦ చీదరించు
మగనితోవిహరింపఁ ♦ దగమిక్కైయుద్యోగ
భరముపైపటపట ♦ బండ్లుగొఱుకు॥

గీ॥ నిన్నియేటికిశ్యామల ♦ యెదనుగుంది
కనమతినదుమనోరూఢిఁ ♦ గొనదుతనదు
పుటుకపాపిష్ఠిదనుచు వా ♦ పోవుచుండె
ఘనమహామోహామాయను ♦ గ్రహమువలన॥

మహా॥ బలే ! బహుచమత్కారంబుగానున్నది. నీశక్తికినంతసించితిని. తక్కినవారికార్యంబులెట్లున్నవి ? అనినకాముండిట్లనియె

సావేరిరాగము—ఆదితాళము.

కౌశలమునుగనుమా - నాశర ॥కౌ॥ కౌశికునినంతటవాని నిమేన - కాపదదాసుని గానొనరించితి ॥కౌ॥ తలక్రిందుగబడితపములుసలిపిన - పలువేదాంతపు భాషలు దెలిపిన - కలికినిగనుగొనినంతనె జనుడు వికారమొందు సారమెందుఁ డిందును ॥కౌ॥ కులముజెడిన కులగురువులుదిట్టిన వెలిబెట్టినఖైదునందుబట్టిన - తలిరుబోడితనచెంతనున్నసురధామముగను తామనమున నెంచును ॥కౌ॥ తనకున్నను గౌగిలింపకున్నను - కలసిమెలసిమాటాడకయున్నను - తనమదిలో జ్ఞాపకమురాగచెలితపముగట్టి తాపముట్టి తిరుగును ॥కౌ॥

సీ॥ నెత్తురుముద్దలౌ ♦ నెలతకుచంబుల

బంగరుగిండ్లని ♦ పట్టిగూడు
చోఁగకుబావియౌ ♦ యంగన పెదవిని
గొండపండనిపంటి ♦ తోడనొక్కు
బోకెలపోగైన ♦ పొలఁతుక మేనుబం
గారుతీఁగెయటంచుఁ ♦ గౌఁగిలించు
దుర్గంధమాంసమే ♦ దురతరావయవముల్
పావనంబనుచును ♦ పన్యసించు

గీ॥ వసనవాన్యులనన్నియు ♦ వదిలిపెట్టి
ఘనకులాచారవర్తనల్ ♦ గట్టిపెట్టి
గరితనురతంబెస్వర్గంబు ♦ గాఁదలంచు
నస్మదీయశరావళు ♦ లంటజనుఁడు॥

వ॥ దేవా నాబాణప్రయోగమువలననగు మఱియొకచిత్రమువినుఁడు॥

గీ॥ తమకులేకజనించిన ♦ తనయుఁడైనఁ
బూర్ణిమాచంద్రసుందర ♦ మూర్తియైన
సురతకాలంబునందునా ♦ సూనుఁడేద్వఁ
బండ్లుకొఱికితిట్టెదరు దం ♦ పతులువాని

వ॥ క్రోధుండిట్లనియె. దేవా ! నాచిత్రంబువినుఁడు॥

చ॥ గురులనుహాంతరిచియటు ♦ గూలఁగఁద్రొక్కి సమస్తవస్తువుల్
బిరబిరడాయవచ్చిమొలి ♦ పెట్టుచుభీమను పైకిదూఁకి గు
ద్దులిమి శిరంబునూపి యిడి ♦ గోయికజూపెదనాదుపౌరుషం
బదయుమటంచుహింపకు ర♦యంబునఁబొల్పడునేనుబూనఁగన్॥

చ॥ తవధనమెల్లఁబోయినను ♦ దబ్బరలెన్నియొయాడినైన బం
ధనములగూలఁద్రోసినను ♦ దాపముదీరకయార్చికొంచుఁదా

ననయముఁ బంక్తులఁ గోర్కుచును ♦ నాహుతి చాలని వహ్ని రీతి నా
తనికలనాశనంబయిన ♦ దాఁక ద్యజింపఁడు గ్రోధవాత్మలోన్॥

వ॥ అంతలోభుఁడిట్లనియె॥ దేవా. నేనాక్రమించిన తోడ నేమను
ష్యుఁడు॥

సీ॥ ఈదురుగాఁ గడుపారఁ ♦ గూడు భుజింపఁడు
కన్నారనిద్దుర ♦ గాంచ డెపుడు
పెద్దలు మాటాడఁ ♦ బెడచెవితో వినుఁ
గూర్చున్న చోమటి ♦ గూరుచొనఁడు
అర్థులు కనుపడ్డ ♦ నటునిటు పోఁ జూచుఁ
జిత్తంబు నిలకడ ♦ సేయ డెందు
దీర్ఘమౌ యాయాహనఁ ♦ దెంపు సేయఁగ లేఁడు
తన బాగు కోరుల ఖే ♦ దంబు బెట్టు॥

గీ॥ నిన్ని యేటికి నే బూన ♦ నెన్ని యున్న
వరుస బ్రహ్మాండకోటులు ♦ వచ్చిపడిన
నర్థమునకయి పాతిర ♦ లాడుచుండు
నిటులొనర్చితి దేవ నే ♦ నెల్లవారి॥

మదుఁడు॥ దేవా నాచమత్కారమును వినుఁడు॥

గీ॥ కన్నులున్న నెదటివానిఁ ♦ గాంచనీను
చెప్పుమాటలఁ జెవులలోఁ ♦ జేరనీను
నోరు పెద్దదియున్నను ♦ నుడువనీను
మదుఁడనగు నేను మనుజుని ♦ మార్కొనంగ॥

మాత్సర్యుండిట్లనియె॥ దేవా నాకౌశలంబు వినుఁడు।

మంజరి॥ పగులు లాభమొందుటగని కన్నుల ♦ వాయునట్లు నేడిపించెదన్

పరులసుఖపడుటగాంచి నభోజన ♦ పానంబుల విడిపించెదన్
ఏపట్లను నితరులయున్నతదశ ♦ కీసడించుకొనఁ జేసితిన్
చూపోపమి తనమను బీజంబును ♦ సుష్ఠుగ బ్రజమది నాటితిన్॥

మహా॥ నవ్వి, వహ్వా ఎంతపని జేసితివి. మీరందరును దరే. మీచరి
త్రంబులతివిచిత్రంబులు. ఇంకెవరేపనిని జేసిరి ?

అబద్ధుండిట్లనియె॥ దేవా నేఁ జేసినపని వింటిరా ?

గీ॥ ఒకనియొద్ద రతను ♦ మున్నఁ జూడఁగఁగాని
నన్ను నడుగ వాఁడు ♦ నాకె బాఁకి
యిమ్మటంచు రతన ♦ మెగవేసి దిగ్రమింగి
నమ్మునట్లు జేసి ♦ నాసు సభను॥

దంభుండిట్లనియె॥

సీ॥ తినుటకు లేకున్నఁ ♦ దీరైన మీసాల
సంపెంగనూనఁ బో ♦ సంగఁజేసి
సదిభక్తి లేకున్న ♦ మంచిరుద్రాక్షతా
వళము మానమునఁ ద్రి ♦ ప్పంగఁజేసి
సంధ్యవార్చకయున్న ♦ సగసవిభూతిపిం
జెలగోచి ధోవతుల్ ♦ గలుఁగఁజేసి
పొట్టలోనక్షరం ♦ బులు లేకయున్నఁ దీ
ర్పులు దీర్పఁ బండిత ♦ పుత్రుఁ జేసి॥

గీ॥ యెవ్వరే మంత్రమో యనుభయం ♦ బింతలేక
పలువిధాల బడాయిలఁ ♦ బలుకఁజేసి
రాచకార్యాల బిరుదుల ♦ వైచికొంటి
దేవ మిముఁగంటి నాస్థితి ♦ దెలుపుకొంటి॥

గీ॥ పూజ్యుఁడనటంచుమ్రొక్కుదురెల్ల ♦ భూమిపతులు
వెలయునాసనములపైని ♦ విష్టఁజేసి
చరణధూళిశిరంబున ♦ సంగ్రహించి
పొగడిరనిచెప్పుచుండు నేఁ ♦ బూనజనుఁడు॥

వ॥ దేవా నేనాక్రమించినపురుషుండు తనభార్యతో నేకాంతంబుగఁ జెప్పుమాటలవింటిరా ? ॥

హిందుస్తానితోడి—ఆదితాళం.

మనకేమేయిక మనకేమేయిక - మనకేమేయో - మగువా కలవైన ॥మ॥ అబ్బాయిపెండ్లిలోన - నారువందలార్జించితి - సుబ్బయ్యకు బడాయిల్ జెప్పి డబ్బువందగా జేసితి ॥మ॥ ॥౧॥ భూతవైద్యం పేరుజెప్పి జొంకివందగా జేసితి - నాతనియింట్లోసాక్ష్యంజెప్పి వైదునం దల్ గా జేసితి ॥మ॥ ॥౨॥ యాగముజేసినయప్పుడె యాబువేల్ మిగిలించినాను - బాగుగా గూర్చితిడబ్బు బ్రహ్మసత్రం బెట్టినపుడె ॥మ॥ ॥౩॥ జాతకములు వ్రాసికొంత సంగ్రహంబు జేసినాను - భూతిజూచియిడిన డబ్బు భూస్థాపము జేసినాను ॥మ॥ ॥౪॥ మతిపటాటోపంబుజూచి మంచిబ్రాహ్మణుడవన్నారు - గుటిమీఁగరుద్రాక్షల్ జూచి గురుమూర్తియనిపొగడినారు ॥మ॥ ॥౫॥ ధనంబుగూర్చుటకు నేనెన్నో దంభములను వేసినాను - జనంబులకు బ్రహ్మవతారమని - మనంబునమ్మగ జేసినాను ॥మ॥ ॥౬॥

అహంకారుండిట్లనియె॥ దేవా ! నాకువశుండుగాని ప్రాణియొకండును లేఁడు నేనుసోకినమాత్రమున నే ప్రతిజనుండు నిట్టుబల్కుచుండును॥

ఉ॥ పలుగుటిలోననన్నునెళ ♦ బాసనమేల్ బిరుదొందినాను స

త్కులమునఁబుట్టిదాతయని ♦ గొప్పప్రసిద్ధినిగాంచినాను వి
ద్యలఁగసినాను మిత్రులను ♦ దారకులంగనినాఁడ నింకనా
వలెపరమోత్తముండవగు ♦ వాఁడవెసీవను రొమ్ముఁద్రట్టుచున్॥

పై శున్యుండిట్లనియె॥ మహారాజా ! నేనుపాపంబనిర్మైన వెఱువక యెన్నెన్నో పనులుజేసితిని అందుఁగొన్ని వినుఁడు॥

సీ॥ అత్తకోడండ్రకు ♦ ధ్యానుకొండెముల్ సెప్పి
తగవుగనిపోరు నే ♦ ర్పరచినాఁడ
తండ్రికొమరుల మ ♦ ధ్యను వాదములఁగూర్చి
ముఖబంధములఁజూపి ♦ మురిసినాఁడ
సాలుమగలకుమి ♦ ధ్యాలాపములఁబన్ని
సంసారభంగం బొ ♦ సంగినాఁడ
ప్రాణమిత్రులకుఁ దీ ♦ రనిపోరుఘటియించి
చిత్రచిత్రముల సీ ♦ క్షించినాఁడ॥

గీ॥ కలిగినంతభుజించి సు ♦ ఖంబుగాను
గూడుచానసీకకొండెముల్ ♦ కోటిగూర్చి
యందుఁజీవాళ్లుదినిపించి ♦ యావివేకు
మతముదొలగింపఁ జేసితి ♦ క్షితితలేంద్ర॥

మహామోహుఁడు॥ శహబాస్. బలే. బలే. నాకోర్కెనగతయు దీర్చితివి. దీర్ఘాయుష్మంతుఁడవగుము॥

వ॥ అప్పుడు చార్వాక కాపాలిక దిగంబర క్షపణక బౌద్ధ సోమసిద్ధాంతాదిమతనాయకులరుదెంచి దేవా ! మేమావివేకునిపేరైనఁ బ్రజలెరుంగకుండునట్లు, వానిమతభంగము జేయుటయేగాక మనమతమును స్థాపించుటకై చేసినయుపాయంబులిన్నని చెప్పఁజా

లము. అవియసంఖ్యాకంబులు పరస్పరభిన్నంబులు గావున సంక్షేపంబుగాఁ జెప్పెదము. చిత్తగింపుఁడు॥

గీ॥ ఒకనిమాటనొకఁడొప్ప ♦ కుండునట్టుల
పలువిధములగుమతములఁ ♦ బాదుకొలిపి
దేవుకండలుజీలంగఁ ♦ దీసినాము
తగ్గవివేకి నిరాకుండఁ ♦ దరిమినాము॥

వ॥ ఇంతయేల, మనరాజ్యంబునఁగలనైభవమెంతైనఁగలదే? వినుఁడు

ఉ॥ రాముని రాజ్యమందునసన ♦ రాతుల బాధలుగల్గులోపము
ద్రామయుధిష్ఠిరేంద్రునకుఁ ♦ దమ్ములపాలిడనట్టిలోపమో
భూమితలేశ్వరా! తమరు ♦ పూనినరాజ్యమునందులోపము
ల్లేమియులేక మీమహాతు ♦ మెప్పుడుఁజెల్లురవిప్రభాఢ్యనై॥

వ॥ ఇట్లు నిత్యోత్కర్షంబుల నుగ్గడించుచు రాజ్యదృప్తులై యుండనంతనక్కడ॥

ఉ॥ మోహనిబద్ధపాశములఁ ♦ బూనఁగమాయయుమచ్చుమందుఁబై
సాహసవృత్తిఁజల్లగను ♦ స్మారకమించుకమైనలేక తా
సాహసవంతుఁడయ్యునిలఁ ♦ జచ్చినశానిక్రియన్ వివేకుఁడే
యూహయులేక నిద్రగొని ♦ యుండెనుగర్మమునెంపశక్యమే॥

ఇట్లు బహుకాలంబరిగినపిమ్మట॥

మంజరి॥ వికటదీర్ఘతరనిద్రజెందిన వి ♦ వేకునకాస్వప్నములోన్
సుకృతుండనునొకసిద్ధుఁడుగన్పడి ♦ శుభవాక్యములనిట్లనియెన్॥

సురటరాగము—ఆది తాళము.

వివేకమహారాజా యికనిద్దురవిడిచివేగరమ్మా - చాల తడవాయనులెమ్మా - మోహము నెడబాపుముహామ్మా ॥వివే॥ ॥౧॥ వికారములడంచి క్రమ్మరగన్వయుం - ప్రకాశునకు బ్రకాశమునొసంగుము ॥౨॥ కమలహితుడులో కము మేలొందలిపెడి - క్రమమునవాత్మని గనుగొనజేయుము ॥౩॥ విక్షేపావృతి విధమెడబాపిన - నీక్షణమునవాత్ముడుదననెఱుగును॥

వ॥ ఇట్లు దెలుపనంతవివేకుండు నిద్రమేల్కాంచి స్వప్నంబున వచ్చెరువంది పాశంబులందివిచిచెదరిన బలంబుల నమకూర్చుకొని మొక్కయెడ తనభార్యయగు శాంతిదేవితో రహస్యంబుగా నిట్లనియె॥

భైరవి—రూపకము.

వినవే వనితామణి ॥విన॥ చెనటులునతిక్రూరులువారు-జేయుచున్న పాపకార్యము ॥౧॥ పరమేశుడు జగదీశుడు - పరుడుచిదానందమయుడు-పరమాత్ముడుకారణుడగు - ప్రభువిట్టులవెలుగుచుండ—పరగనహంకారాదులు - బట్టిపాశశతములచే - తరిమిబిగియగట్టిదీన-దశనుజెందజేసిరయో ॥వినవే॥

వ॥ అట్టివారిదుర్వృత్తియు,మాతాతగారిదురవస్థయుఁగూడనామూలాగ్రంబుగాఁ దేటపరచెద, వినుము॥

గీ॥ కారణంబులకెల్లను ♦ గారణుండు
సకలతేజంబులకును దే ♦ జస్స్వరూపుఁ
డట్టిఁడిట్టిఁడనశక్య ♦ మైనవాఁడు
తన్మయుఁడుసుమ్ము నాదు పి ♦ తామహుండు॥

గీ॥ కలఁడులేఁడనుటకుఁగూడఁ ♦ గారణుండు
కలఁడులేఁడనుమాటలు ♦ గానివాఁడు
రెండనెడిమాటయెప్పుడు లే ♦ కుండువాఁడు
తన్మయుఁడుసుమ్ము నాదు పి ♦ తామహుండు॥

గీ॥ పదిబలుకుచున్నన్న నే ♦ దేదివిన్న
నేదలేదన్న నతనిచే ♦ నెఱుఁగవలయు
తెలియనాతనికిందు నే ♦ దియును లేదు
తన్మయుఁడు సుమ్ము నాదు పి ♦ తామహుండు॥

గీ॥ కాఁడు దేహేంద్రియముల హం ♦ కారచిత్త
బుద్ధిప్రాణంబులును భూత ♦ ములును గాఁడు
అన్నిటికి దూరమైన సాక్షి ♦ యైనవాఁడు
తన్మయుఁడు సుమ్ము నాదు పి ♦ తామహుండు॥

చ॥ కనఁగొనఁ దీపితజ్జ్వలము ♦ కంటెను వేఱుగ నుండకున్న వే
రను చుఁ బ్రసిద్ధినొందుగతి ♦ నాత్మునికంటెను భిన్నమైయచే
తన, జడమయ్యు మానివశ ♦ తన్ బహుశక్తులు గాంచినట్టి యా
గుణనిధి మాయ యాత్మునకుఁ ♦ గూర్చెను బంధము జీవనామమున్॥

గీ॥ పాణిపాదంబులును లేవు ♦ పనులు సేయు
కన్నులును శ్రోత్రములు లేవు ♦ కనును వినును
చావుపుట్టుకలును లేవు ♦ చచ్చుఁ బుట్టు
దేవుఁడయ్యు నవిద్యచేఁ ♦ జీవుఁడగుచు॥

వ॥ మఱియు నా జీవుండు కామక్రోధాది సహవాసముచే నిట్లను
కొనుచున్నాఁడు॥

సీ॥ కొడుకులిద్దఱుఁ బంచు ♦ కొనఁజాలదీ భూమి
చెఱిపదియకరముల్ ♦ జేర్పవలయు
బలముగా లంచముల్ ♦ బట్టి నా భార్యకు
బంగారుజడ నేను ♦ పరుపవలయు
పొరిగింటి యజమానుఁ ♦ బోఁదోలి యాచోట

మేలైనమేడ ని ♦ ర్మింపవలయు
నగ్గలకిక్షకయా యర్థంబు మిగిలించి
కుదురైన పనిముట్లు ♦ గూర్పవలయు

గీ॥ పనుచు తెఱాచన సేయుచు ♦ ననుదినంబు
దుర్మనః కామముఖ్యుల ♦ తోడఁ గూడి
తనచిదానందరూపంబు ♦ తాను మఱచి
చెనుగు సుఖమని తలపోయు ♦ జీవుఁడెపుడు॥

వ॥ అనిన విని మతిజేవి యిట్లనియె - ప్రాణేశ్వరా, సూర్యునకంధకారము
లేనట్లు పరమేశ్వరునకు బంధము లేదని వింటిని, తమరు పరమేశ్వరున
కు బంధము గలిగెనని చెప్పితిరి అది యెట్లో నాకీ సందియంబు వాపుఁడు

అనిన విని వివేకుం డిట్లనియె - ఓసీ ముద్దరాలా! నేను చెప్పినది నీకుఁ దె
లియ లేదు వినుము, కేవలునకు మాయయే లేదు, సత్త్వప్రతిబింబము
మాయను బొందుచుకొని యీశ్వరుండయ్యె, రజఃప్రతిబింబము
మాత్రమవిద్యావశవర్తియై భేదదృష్టిం బొందుటం జేసి జీవుండయ్యె, అ
గ్నినుండి వచ్చిన విస్ఫులింగ మగ్నియైనట్లు పరమేశ్వరాంశభూ
తుండగు జీవుండు పరమేశ్వరుండే యగును. మఱియు

కం॥ స్ఫటికంబు జపాకుసుమసన్నిధిని ♦ బరగ నెఱ్ఱనై యున్నన్
దిటవుగ స్వాభావికమై యుండదు ♦ తెలుపును వదలు నయ్యెన్నన్
మాయను బొందు నీశ్వరుఁడ ♦ వమ్మాయ యుదనవశముగుటన్
మాయ యీశుని స్వరూపము మాత్రము ♦ మఱి భేదంబుగ జూపున్॥

ధర్మ్యాపురాగము—ఆటతాళము.

ఇటులుదలంధునా యీశుఁడు జీవుడయి ॥యిటు॥ మాటుమాయ
జేసెను = మాయను గూడవరించగ ॥౧॥ పేరునామములు పేరునామత్రములు

వీరునాపుత్రులు - వీరునాభ్రాతలని ॥2॥ ఘనవిద్యనేర్చితి - ధనములా
ర్జించితి - ననుచువచించు నహంకారంబుచే ॥3॥

కం॥ అనువొందమనఃకల్పన
కనుకూలునిజేసియాత్మ ♦ నామాయా కా
మినియీచందంబున బ
ద్ధునిజేసెస్వయంప్రకాశు ♦ దుష్టత్వమునన్॥

ఉత్సాహ॥ కాననామహాత్మునిర్వి ♦ కారుఁబాశబంధముల్
పూనకధికసులభముగను ♦ బోవునట్లుపాయముల్
మానసంబునందు నేఁడు ♦ మనముపూనఁగావలెన్
బూనిదూదియెగురఁగాలి ♦ వోల్కి ప్రాణనాయకీ॥

వ॥ అనిపలికివివేకుండు బంధుమిత్త్రాదుల రావించివారితో నిట్లనియె॥

సీ॥ హితులారఘనబంధ ♦ తతులూడఁగాఁదీసి
జీవునిసుఖవంతుఁ ♦ జేయవలయు
దానికిమొదటిసా ♦ ధనముమనోవిభు
మనపక్షమునఁజేర్చు ♦ కొనఁగవలయు
జనకునిమనవైపు ♦ గననీనియామోహు
సకుటుంబముగనింకఁ ♦ జంపవలయు
వైరాగ్యుఁబంపిమ ♦ నోరాజునరికట్టి
యొరుజోలినెత్తనీ ♦ కుండవలయు॥

గీ॥ శాంతిశ్రద్ధాదులపని ష ♦ త్కాంతఁదెచ్చి
కోరినాసంగమమునకుఁ ♦ గూర్పవలయు
మతికదలకుండవలయుఁ దా ♦ మసములేక
మాకపుడుబుట్టవలయుఁ గు ♦ మారుఁడొకఁడు॥

మం॥ సాంద్రానందాకృతినాబ్రహ్మ ♦ నందనందనుఁడుపుట్టి
ముందుగదర్శనమిడఁదనబంధ ♦ మ్ములన్నావలఁబోనెట్టి
యరయఁగబుద్బుదమంబురాశియం ♦ దైక్యమైనగతిఁదోపన్
బరువడిజీవుఁడమాయకుఁడగునా ♦ పరమేశ్వరుఁడై యొప్పన్॥

వ॥ మిత్త్రులారా! జీవుఁడుపరమేశ్వరునిలో నైక్యమగునపుడు మనకందరికిఁగూడఁబరమేశ్వరసాయుజ్యముగలుగును మహాత్ములకుపకారముఁజేయుట పరమధర్మము మనయర్ధరాజ్యమునకై మహామోహునకు మనధర్మునిచేరాయబారమంపెద. మీరుమహామోహునిదుర్బోధలవినకుండునట్లు హితబోధజేసి ప్రజలను మనకువశులనుగాఁజేయుఁడు అనిపల్కి శాంతిశ్రద్ధావిష్ణుభక్తులను బోధార్థమంపి ధర్మునింబిలిచి ఓయీ! ధర్మా! నీవామహామోహునితో నిట్లుచెప్పుము॥

మంజరి॥ అన్నదమ్ములురణమ్మునఁజచ్చుట ♦ యపఖ్యాతియగుననుచు మా
అన్నకునగపాలిడిరాజ్యమ్మున ♦ హాయిగాఁబ్రదుకుమనుము
ఒకనిసొత్తువేరొకఁడుహరించుట ♦ యొప్పిదంబుగాదనుము
సకలవిధములవివేకుఁడునీదు కు ♦ శలముగోరినాడనుము॥

వ॥ ఇట్లుదెలిపి యొకయుత్తరంబుఁగూడ వ్రాసియిచ్చిన నాధర్ముండు దానిఁగొనిచని మహామోహుని సభాభవనంబున దర్శించి యుత్తరమొసంగ మహామోహుండిట్లు చదువఁదొడంగె॥

శ్రీరస్తు. శ్రీమదఖండబ్రహ్మాండమండల మండనాయమాన నవఖండమండిత మహీమండలాఖండలుండగు చిరంజీవి మహామోహునకు—భద్రగజుండగు వివేకమహారాజనేకాశీర్వచనంబులఁజేసి వ్రాయునదంతము—ఉభయకుశలోపరి.

అస్మత్పిత్రార్జితంబగు రాజ్యంబు ననుభవించుటం గాంచి కన్నులారసంతసించితి; కానింతవరకును ప్రతితీర్థసేవాదులచేఁ గాలంబుగడిపితిని, ఇప్పుడు మీకందు వసించుటకు నాయర్ధరాజ్యంబు నొసంగుము. ఇవే యనేకాశీర్వచనములు. శ్రీ శ్రీ శ్రీ

మ॥ అనియుత్తరము నుఁజదివి మోహాన్నృపుఁ ♦ డాగ్రహంబు చెలరేఁగఁ
గనుంగొనలను నిప్పులు రాలఁగ భట ♦ గణంబులతో నిట్లనియెన్॥

కం॥ ఏమీ ! వివేకుఁ డస్మ
త్సామర్థ్యము నెఱుఁగలేక ♦ తా రాజ్యభరం
బే మోహము లేదనట యే
మేమీ ! యీపిచ్చియూహ ♦ యేటికిఁ గలిగెన్॥

వ॥ ఔరా ! ఈమాటలు గర్భనిర్భేదంబు చేయుచున్నవే ! తాను తీర్థయాత్రలచేఁ గాలము గడిపెనట. ఇప్పుడు రాజ్యమేలఁ దలచెనట ! రాజ్యమా? ప్రాణాశకిష్టుండయ్యెనా రాజనామము వదలఁడయ్యె; ఆహా ! ద్వాపరాంతంబు వరకు రాజ్యంబు నలిపిన సంస్కారం బిట్లు పురిఁగొల్పుచున్నదికాఁబోలు. ఇంకెన్నటికి నిట్టి పిచ్చియుత్తరంబులు వ్రాయక జాగ్రతగా బ్రతుకుమనుఁడు. అంతియ్యె మెఱుఁగక యీయుత్తరంబుఁ దెచ్చిన ధర్ముని కారాగృహంబున నుంచుఁడు. అని యిట్లు చేయించిన కొంతకాలంబునకు, వివేకాలోచనంబెఱింగి శాంతిశ్రద్ధావిష్ణుభక్తులచెంత నిలువజాలక మహామోహుని వార్తావహులు తమ రాజుతో నిట్లనిరి॥

కేదారగౌళరాగము—ఆదితాళము.

దేవా మామనవి నివినుమో ॥దేవా॥ ॥౧॥ ఈవేళను చిత్రమొకటిబుట్టెను - కావగదవె నమ్ము భయము దీరిచి - యావివేకుడు నన

సమ్మతుఁడుగా - బోవుచుండె నేవిధి సైరింతువొ ॥దేవా॥ ॥౨॥ మనందున నల నల్లజంపి మీతం - డ్రి దమనశమములఁ గైకొని వైరా - గ్యంబగబురికొల్పి కదలనీయక - బందుజేయ యత్నించుచుండిరట ॥దేవా॥ ॥౩॥ అతిశాంతియును శ్రద్ధయునను పసి - త్యాంతిని వివేకునితోఁ గలసి పగ - నంతటయమాదులను నమ్మున కును బ్ర - హ్మానందమందను కొడుకు బుట్టునట ॥దేవా॥ ॥౪॥ ఆకామరుడు జీవుండను నామము - గైకొని సవికారుండగు నాత్మని - నేకరూపుగా సల్పదక్షుఁడట - యీక్రియ వారలకిష్టంబగునట ॥దేవా॥

వ॥ దేవా ! మఱియొకవిశేషంబుగలదు. విష్ణుభక్తియను మహాప్రభావముగల యోగినియున్నదిగద. ఆమె శక్తి నిదివఱకే మనకలిపురుషుఁడు భగ్నము జేసినాఁడు. అయినను నిప్పుడామె శాంతిశ్రద్ధలతోఁ గూడి రహస్యముగా నందందుఁ దిరుగుచున్నది. మాపాలిటికామె పిడుగు. మేమామెనుగంటనైనఁ జూడజాలకున్నాము, దేవరవారేమిచేసెదరో ? ॥

వివేకుఁడు॥ ఆహా ! ఇదియంతయు వివేకుని ప్రోత్సాహమే దీనికొకయుపాయమున్నది, మనము శాంతికి భయపడనక్కఱలేదు, ఏలనన॥

చ॥ ధనమొకకోటియున్న హయ ♦ దంతిరథావళులున్న మేడలుం
దునను గువిద్యలున్న నధి ♦ కంబగు క్షేత్రములెన్నియుండినం
దనకవిచారమంచు నిర ♦ తంబును బాతంలాడి పోఁగుసే
యునెదఁదలంచుఁగాని యెపు ♦ డైనను శాంతిని బొందసేర్చునే ?

వ॥ ఇట్లుండుట మానవులకు మాత్రమే కాదు, దేవతలకుఁ గూడనిట్లు॥

గీ॥ విధికి సృష్టిక్రియలయందు ♦ విసుకులేదు
తనివిఁగొనఁడుమ కౌఁగిలిం ♦ తలకు శివుఁడు

శౌరిలక్ష్మీకలంకృతి । సలుపుచుండు
నింద్రియోపశమముగల్గు । టెల్లొరులకు॥

వ॥ కావున శాంతికిభయంపడవలదు, విష్ణుభక్తితోఁగలియుటచే సాత్త్వికశ్రద్ధబహుసమర్థురాలని తోఁచుచున్నది, ఇప్పుడొకయుపాయముచే వారుముగ్వురను మడియఁగలరు, వినుఁడు॥

మంజరి॥ చతురసాత్త్వికశ్రద్ధసుగైకోన । శాంతిదిగులునఁగృశించుక్
అతులితమైనసఖీవిరహముచే । నాయో నియునశించుక్
అందుచేతఁదొండమువిరిగినగజ । మట్లువినేరుఁడుదాను
గుందుచురాజ్యంబునపాలివ్మని । కోగకయత్నముమాను
అశ్రద్ధనుహరియించగమనమి । థ్యాదృష్టియెబలుజాణ
విశ్రాంతినిగోరమనాస్తికతా । బిరుదొందినసైరాఁ॥

వ॥ అంత॥

జంఝూటీరాగము—జల్వతాళము.

నాస్తికతే వచ్చెనంత సాధుజేరగ ॥తేన॥ నాస్తికసౌందర్యమెంతోనయముమీరగ ॥నాస్తి॥ ॥౧॥ ఇటునటుజూచి-యటునిటుజూచి-యెక్కిరించుచు ? ఎక్కిరించుచు - బలు - దిక్కరించుచు ॥నాస్తి॥ ॥౨॥ మఱిమఱినగుచు - బిఱబిఱజనుచు - కొఱకొఱలాడుచు - కొఱకొఱలాడుచు - విభు వఱిమిఱివేడుచు ॥నాస్తి॥

వ॥ ఇట్లువచ్చుచున్నయామెనుజూచి మహామోహుండు దేవీ నీవిలాసంబాశ్చర్యంబుగానున్నది, నీకన్నులిట్లెఱ్ఱగానుండుటేలనో చెప్పుము॥

నాస్తికత॥ దేవా ! నాకునిద్రవచ్చుచున్నది, ఏలనన, ఒకమగనితో సంసారంబొనర్చునువిదలకుసహితము తెల్లవారులు నిద్ర

లేక కునికిపాట్లువచ్చుచుండును, నాకో కాముఁడు, క్రోధుఁడు. లోభుడు, ఆప్తైనమీరునుమగలే, ఇంతయేల, మనకులములో నాకుమగఁడుకానివాఁడెవఁడు ? గర్భస్థజరాయుపిండముకూఁడ నాకుచిన్నముద్దులమగఁడు, ఈపెద్దదయ్యములు నాచిన్నభూతములుగూఁడనన్నెప్పుడునుబ్రతుకనీయవు, తమరురమ్మన్నప్పుడురాకుంటె మీకుఁగోపము ఈనిద్రకెట్లోర్చెద, అని మహామోహునిగౌగిలించుకొని నతండిట్లనియె॥

మ॥ వహవానీవిటుకౌగిలించుటను నా । వార్ధక్యమీవేళఁబో
నహహా ! వెన్కనువచ్చెనింద్రియముల । త్యానందముంబొందెనం
గ్రహరూపుండగుమన్మధుండుబికి మే । రణమీరియాటాడెనా
మహనీయంబగుక్రొత్తజవ్వనము స । న్మానించితౌకోమలీ॥

వ॥ ఇట్లుపలికి॥ దేవి ! వినుము, మనశత్రుకోటిలోనుండు నాశ్రద్ధాపిశాచియిప్పుడు మనరాజ్యభంగమునకు కారాకురాలుగానున్నది, దానింబట్టి యీడ్చుకొనిరాఁగలవా ?

నాస్తికత॥ మహాప్రభూ ! మహాప్రసాదము, వాములఁదినెడిస్వాములకుఁ బచ్చిగడ్డిఫలాహారమా, అనునట్లు నాకాపెయెంత? వివేకునైనను దేఁగలను॥

మహామోహుఁడు॥ దేవీ ! ఎట్టిమాయోపాయంబులచే నాపెనుదెచ్చెదవో చెప్పుము ? ॥

నాస్తి॥ దేవా వినుఁడు. అశ్రద్ధలోకులచెంతఁజేరి మోక్షమున్నదనియు, యజ్ఞాదులఁజేయువలయుననియు, శాస్త్రపురాణాదులు ప్రమాణంబులనియు, నేమేమోబోధించుచుండును. అట్టి

యామెను గట్టి తెచ్చి ధూపమా పెదను, మఱియు నామె మా
టలనమ్మకుండుటకు లోకులకు నేను జేసెడి బోధ వినుండు॥

సీ॥ ధర్మశాస్త్రోక్తమా ♦ కర్మముల్ దబ్బర
మోక్షంబనెడిమాట ♦ మొదలె లేదు
శ్రుతిమార్గమసలె స ♦ మ్మతి జేయఁజాలదు
సౌఖ్యమ్ము జెఱుప శాస్త్రములు బుట్టె
జన్నంబులను జేయ ♦ స్వర్గంబనుటసున్న
నయమార్గమునను బు ♦ ణ్యము వాళ్ళ క్కి
సాయుజ్యమనుమాట ♦ సర్వశూన్యమ్ము స
దాచారమున శుద్ధి ♦ దనుట కల్ల॥

గీ॥ యున్నియును వట్టివేయని ♦ యరసి తెల్పి
నాత్తిం పైగొట్టి శ్రద్ధను ♦ నేను తెచ్చి
గమనమీపడ యుగదాసు ♦ రాల్చితేను
విష్ణుభక్తినయినఁ గాని ♦ వెలుపు లేక॥

వ॥ ఇట్లు పలికి యానాస్తికతయను ఘోరతాపంబున వెడలి సమయం
బుఁజేసి॥

మంజరి॥ అపుడు సాత్త్వికశ్రద్ధను గైకొని ♦ యానాస్తికతాదేవి
కపటంబున బిగియంగఁగట్టి తెచ్చు ♦ గదలనీక బల్ కీవి
కనులజలమ్ములు కాల్వలుగట్టఁగ ♦ గాసిలి యేడ్చుచునుండఁగ
కనులు మూసియతివేగముతో నా ♦ కాశంబునఁ గొనిపోవఁగ
అతిరౌద్రంబున విష్ణుభక్తియు ♦ ధ్యాదృష్టిని దగుమంగళ
శ్రీకందా శ్రద్ధను బారప్రైచ్చియు ♦ జేరెను బ్రాణములోఁ దగ॥

వ॥ అంతనా విష్ణుభక్తి మహాదేవి యా శ్రద్ధను గైకొనివచ్చి జడునుద్ధర్చి

...డి వంతగుండు శాంతి ధైర్యంబుగలుపి శ్రద్ధతో నిట్లనియె॥

కం॥ తులువ మహామోహుని సే
నల గెలువుమటంచుఁ జెప్పి ♦ నామాటగ నీ
పలుకే సగాండ్లం దెలుపుము
చెలువముగ వివేకు చెంతఁ ♦ జేరుము శ్రద్ధా॥

వ॥ అని తెలిపి విష్ణుభక్తి పంపగా నా శ్రద్ధ వివేకునిం జేరి నమస్కరించి
యిట్లనియె॥

నీలాంబరి రాగము--ఆటతాళము.

మనవి వినుమా - మత్రి దయగనుమా ॥మనవి॥ ॥౧॥ దనకర తే
జయా దినమువ బ్రతికె - కనుగొంటి మెలమి - మ్మనఘచారిత్రా
॥౨॥ కడు దుష్టయా నాస్తి - కతనన్ను బట్టెను - కడగాంక్షిన్ని తెల్ప -
గా నేరధీరా ॥మనవి॥ ॥3॥ వెనుక గావచ్చినా కనులు మూసి తన్ను - కొ
నిపోయెచం కన గొని భూమీరమణా ॥౪॥ అపుడు విష్ణుభక్తి యార్తనా
దము విని - కృపచేసన్విడిపించి-గీటన చెదా ॥మనవి॥ ॥౫॥ తెప్పరిం
చుకొని-యప్పుడా నాస్తికత-తప్పించుకొనిపోయె-తనరాజు కడకు ॥మన॥

వ॥ దేవా, ఆవిష్ణుభక్తి యెట్లో నా ప్రాణములు నిలిపి, తమసన్ని
ధానంబునకుఁ బంపినది, ఇకనాలస్యము చేయక మహామోహా
దులఁ దెగటార్పవలయునని తమతోఁ జెప్పుమని యాజ్ఞయిచ్చెను.

కం॥ అని యిట్టుల శ్రద్ధ దెలిపిన
వినియచ్చెరువంది యావి ♦ వేకుఁడు వేగఁ
దనపరిజనములతో ని
ట్లనియెన్ నయయుక్తి సంగ ♦ తాలాపములన్॥

వ॥ వింటిరే ? అద్దరాత్మందు మనమంపిన ధ్యానబంధంచుటయే

గాక శ్రద్ధనుగూడఁ జంపింప యత్నించెదగదా ! ఇంతియేగాక॥

మంజరి॥ జనకునితమవశముగఁ గైకొనిముమ్మఁ ♦ గనఁబెనుండఁబవలనన్
మనకు నిలుచుటకుఁ జోటిఁక లేదె యకయా ♦ త్మకుశ్రమసలిపినఁ దనన్
పరుని బాధ నావుటకు జగతిమన ♦ పాల్గొనుటకునీ వేళన్
మతి వారలఁ దెగటార్చవలయుని ♦ మ్మహిన్నృపధర్మమిగానన్॥

గీ॥ కౌరవుల నెల్లఁ జంపి సం ♦ గ్రామమునను
వసుధ నేలంగ లేదెయా ♦ పాండుసుతులు
బంధువులఁ జంపజను లెల్లఁ ♦ బాపమనిరె
పాటితగ్గనె నరకకూ ♦ పమునఁ బడిరె॥

వ॥ అనిపలికి ముఖ్యమంత్రియు ననుపమాన సకలవిద్యావిలాసుండును, సమస్తవస్తుగతి గుణదోషవిచారణా కుశాగ్రబుద్ధియునగు వస్తువిచారునితో నిట్లనియె॥

తోడిరాగము—రూపకము.

ఓవస్తువిచారా వినుమిది ॥యోవస్తు॥ ॥౧॥ ధీవరమణిమనము రిపుల - నీవేళను సాధించెడి-యా వెఱవును-నీవు దెల్పు ॥వోవస్తు॥ ॥౨॥ అతిబలుఁడు మహామోహుఁడు - సతనివశులు సర్వజనులు - ప్రతినమించిన యోధవరులు - క్షితినెల్లను - మతిగలచెను - ధృతిమించెను నెటుల గెలుత ॥వోవస్తు॥

వ॥ అనిన వస్తువిచారుండిట్లనియె. దేవా ! మనకిప్పుడు శత్రువధ యవశ్యకర్తవ్యంబు. విష్ణుభక్తి మహాదేవియు, మనకీపనియే యూనతిచ్చినదిగదా, వారివారికి, మనవారికింగల బలపౌరుషంబులు గూడ నుడివెదవినుఁడు. వారిలో నతిరథులగు క్రోధ, మద, మత్సర, పారుష్యులను మన క్షమాదేవి జయింపనోపును, మహా

రథుండగు లోభుని మన సంతోషుఁడు దెగటార్చును. అతిరథశ్రేష్ఠుఁడగు మహామోహుని దమరును, అర్ధరథుండయ్యును నతిమాయికుండగు కాముని నేనును గెలువవలయును. అందరొకయెత్తు కాముండొకయెత్తు. అట్లుగెలుచుట దుస్తరమైనను మనయిలువేల్పగు విష్ణుభక్తి మహాప్రసాదముచే మనకార్యము గట్టెక్కఁగలదు. కాముని చాకచక్యము వినుఁడు॥

కం॥ చందురుఁడుండి గెలును మి
ళిందంబులు చల్లగాలి ♦ లీలావనముల్
సుందరమగు నెలవులు పూ
ర్ణేందుముఖుల చూపు బాణ ♦ మేమనవచ్చున్॥

మఱియు॥

గీ॥ ధనువు చెఱుకు తుంటె ♦ తగు తుమ్మెదలు నారి
పూశరములు చంద్ర ♦ ముండు నేస్త
తనకు మేను లేద ♦ తఁడు గెల్చు జగముల
నెట్టివాఁడు గెల్చు ♦ నట్టివాని॥

వ॥ వాని నొక యుపాయముచే గెలువవలెను. వానికి స్త్రీలే ప్రధానాస్త్రములు, ఆ బాణములఁ దప్పించుకొనిన చో నతని సులభముగా గెలువందగు గాన నతం డాశ్రయించిన పురుషులకు నేనిట్లు బోధించెదను. ఓరీ పురుషుఁడా వినుము॥

మంజరి॥ నెత్తురుగుంటలు మాంసపుదిబ్బలు ♦ నెలతుక బోకెలప్రోవు
నిత్తెముదుర్గంధపునడుపీనుఁగు ♦ నీకసహ్యముగు తావు
నీలోనతిలోనున్నదియొక్కటె ♦ నిర్మలమగు జ్ఞానమ్ము
చాలఁగనీ చేయదియని యెఱిగిన ♦ సందేహమ్ములఁ జిమ్ము

అనుచువిచారణగలపినెలతపై ♦ యాభ్రాంతినిసడలించి
మనసిజుఁడగుకామునిబరిమార్చెద ♦ మహితబోధదేలించి॥

వ॥ అనినవిని క్షమాదేవి యిట్లనియె॥

పూరికల్యాణి--రూపకము.

క్రోధుమదమడంతుక్ - ఆ - క్రోశముసడలింతుక్ - సాధుజనులసత్క్రియలను - బాధించెడిపలుగాకిని ॥క్రోధు॥ ॥౧॥ మఱికనుబొమముడిబెట్టగ - చిఱునగవునుజూపింతును - దరికానికొట్టుటకురాగ దాసోహంరక్షయనుచు ॥క్రో॥ ॥౨॥ కఱుకుకత్తి వెఱుకననుగ్రహపాత్రుడనని దెలిపెద-చెఱుపుతిట్టు తిట్టగనాశీర్వాదంబనిప గడెద ॥క్రో॥

గీ॥ మానవాసుష్యహింసలు ♦ మత్సరుఁడును
క్రోధుమొంచినక్షణములోఁ ♦ గూలిచెడును
రవనిజాతంబునఱికిన ♦ యపుడెసకల
శాఖలును వాడిపోదుమైన ♦ చందమునను॥

వ॥ సంతోషుండిట్లనియె - దేవా, నేనాలోభుని జయించుటకై లోభావిష్టునకుఁజేయు నుపదేశంబు వినుఁడు॥

శా॥ ధీదార్ఢ్యంబునుబూనరా కలిగినం ♦ తేచాలురా నీవిపో
లేదా ? చేఁకిచ్చునధనములుజా ♦ లిందేల్చి, వద్దన్నరా
లేదా ? యప్పుడునీ వగొప్పతనమా ? ♦ లీలంజనంబట్టఁగా
రాదా ? శక్తుఁడవౌదె ? యన్నిటినిగ ♦ ర్మంబేయిడుంగాననా
శాధర్మంబెడలింపుమున్నదియొకని ♦ సంతుష్టునింజేయురా॥

సీ॥ చాలునీపొట్టకీ ♦ వేళనీయన్నంబు
చాలఁగాబ్రతుకగో ♦ పాలుఁడిదును
కొల్లగానాజ్ఞించి ♦ యెల్లవారలుధనం

బెల్లఁగొంపోవంగ ♦ నెఱిఁగినార
బొంగియుండెడిదాక ♦ డిందువారఁగనీక
యుఁదేహంసఁగుఁగగ్గు ♦ మెలఁదుఁజనిన
స్వప్నంబుగూర్చుట ♦ కష్టంబుదార్చుట
కష్టంబుదాపని ♦ కష్టమేల॥

గీ॥ కోరకున్నమరానున్నఁ ♦ గూడివచ్చు
బోవనుండినదాఁచిన ♦ బోనపోవు
నఱచునెఱిఁగిప్రమోదంబు ♦ నందుమోరి
యాశవిడుపుమంగోరిసా ♦ ఖ్యంబుదారి॥

సీ॥ మిత్రిబెట్టులినీకు ♦ మెదదువిందోనరంపఁ
గారాడుచున్నది ♦ కదలనీదు
కదియవచ్చునుబెద్ద ♦ మఱటిమిముసలినోరు
తెఱచిహమ్మనియొక్క ♦ పరిగబ్రమింగు
నిత్తెంబుదరిజేరి ♦ నెఱిపిల్లజలగల
గుంపునెత్తురుదీసి ♦ క్రమ్మచురెడ
చెంగలించితినేని ♦ దొంగబుందనీరు
లోతెఱుంగఁగనీక ♦ ముంచివేయు॥

గీ॥ పుడమిఁజేరానగుంటలోఁ ♦ బడితపీపు
విడచియిలుజేరిహాయనంబు ♦ వడయుమింకో
నేలఁదడసెదవిందుని ♦ ట్లీదులాడు
దుడుకులౌనముసుమానవా ♦ దున్నపోత॥

వ॥ మఱియు నిట్టిభాగవతోక్తి యుంగూడ బోధించెద॥

సీ॥ కమనీయభూమి భా ♦ గములులేకున్నవే ?

పడియుండుటకుఁదూడి – పరుపులేల
సహజంబులగుకరాం – జలులు లేకున్నవే ?
భోజనభాజన – పుంజమేల
వల్కలాజినకు శా – వతులు లేకున్నవే ?
కట్టనుకూలనం – ఘంబులేల
గొనకొనివసియింప – గుహలు లేకున్నవే ?
ప్రాసాదసౌధాది – పటలమేల॥

గీ॥ ఫలరసాములఁగురియవే ? – పాదపములు
స్వాదుజలములనుండవే ? – సకలనదులు
పొసఁగభిక్షంబువెట్టరే ? – పుణ్యసతులు
ధనమదాంధులకొలువేలఁ – దాపసులకు॥

వివేకుఁడు॥ చాలు. చాలు. సంతోషా, నీవంతటివాఁడవే, నీవాక్యంబులు శ్రోత్రామృతంబుగానున్నవి, యీరీతి శత్రుజయమునకు బయలుదేరుడు. విష్ణుభక్తి మహాదేవీ ప్రసాదము జయసూచకముగానున్నది (ఇట్లు తెలిపి నిఖిల సేనానికాయంబుల సిద్ధపరచి)

ఉ॥ సాహసకార్యమూనితివి – శాలకృపాభరితాంతరంగమాం
పాహియటన్న నాచిభవ – బాధముబాపెడిదేవలోకులౌ
ద్రోహమొనర్చినస్మృతిని – ద్రోసెడిదుష్టుని బాపశీలునా
మోహుజయించునట్లుగన – మోఘవరంబునను గ్రహింపుమా॥

వ॥ అని యిట్లీశ్వరధ్యానంబుగావించి॥

మంజరి॥ వేయిహయంబులఁగూర్చినరథమున – నెక్కుచుఁదనసేనలతోఁ
బాయకవెలువడినై యాయకునిం – బంచెసంధికైగురితోఁ.

వినకమహామోహుఁడు సేనలతో – వెడలి పెంపుదీపింపఁగ
వసదమునఁదెగజింఁచుచునప్పుడు – వచ్చెవివేకునిసొంపఁగ॥

వ॥ ఇట్లు కళేబరపురంబున, మహామోహునిసేనలును, వివేకునిసేనలును నిలిచి యిరుకెలంకుల నిలిచి వ్యూహంబులఁబన్ని చిత్రవిచిత్రంబుగాఁ బోరుచుండ నట్టియెడ॥

మలయమారుతము--ఆదితాళము.

రణమొనర్చిరి రాజసైన్యములు ॥రణ॥ పణములెన్నొగూర్చి బాణములబేర్చి-యణుమాత్రముల-త్యంబునప్పకుండ ॥రణ॥ ॥౧॥ భద్రనాగముల - పైవసించిలీల - ముద్రలెల్లగూర్చి - ముందుకేగియార్చి ॥రణ॥ ॥౨॥ భయములెల్లగుంది - పటుధైర్యమంది - క్రియలశుద్ధిజేసి - రిపులపైనిద్రోసి ॥రణ॥

అప్పుడు॥

గీ॥ బౌద్ధచార్వాకజైనకా – పాలికాది
యోధులనుబంపమోహుఁడా – యుద్ధమందు
వేదవేదాంగఘనపురా – ణాదిసాధ
నములనొంచెఁగళాదేవి – యమితశక్తి॥

వ॥ అట్టి యామహావీరయుద్ధమందు వస్తువిచారుండు కాముని నిర్జించె. క్షమాదేవి క్రోధ, పారుష్య, హింసా, దంభా, దులహింసించె. సంతోషుఁడు, లోభుని, తృష్ణను, దైన్యుని, అనృతుని, పైశున్యుని, చౌర్యుని, వధియించె. అనసూయ, మాత్సర్యునింబరిమార్చె. శాంతి యహంకారుం ద్రుంచె. వినయుండు మదునిగీటడంచె. పరగుణోత్కర్షుండు - మానునిజయించె. శరీరాత్మవాదులన్యోన్యసైన్యవిమర్దనంబులంగూలిరి. మఱియు మహామోహ

యులగు, సౌగత సౌత్రాంతికాదులు వివేకసైనికులయెదుట ని లువంజాలక దేశాంతరగతులైరి. ఆసమయంబున వివేకుండును మహామోహుండును పుంఖానుపుంఖంబులుగా బాణంబుల బ్రయోగించుచుఁ బోరుచుండ నిట్టియెడ॥

ఉ॥ కాదలరామరావణుల ♦ కర్జము ఫల్గునకర్ణయుద్ధముం
గాదలదేవదానవుల ♦ కయ్యమునట్టిది యావివేకి ధా
త్రీదయితుండుమోహుఁడును ♦ దెంపునఁబెంపునఁజేయుయుద్ధమా
త్యాదరలీలఁజూడవల ♦ దా ? నరజన్మమునెత్తి సందుకున్॥

గీ॥ తగువివేకబలము ♦ తనబలంటునుగూల్ప
విష్ణుభక్తియిడిన ♦ విద్యవలన
మోహరమునఁదాగె ♦ మోహుఁడెచ్చోటనో
చెడ్డనడతయున్నఁ ♦ జేటుగాదె ? ॥

అంత॥

మంజరి॥ మహావీరసంప్రహారమునన ♦ మ్మహామోహునకులమెల్లన్
విహారములుడిగి ప్రహారములఁబడి ♦ విగతప్రాణులుగాఁగన్
మనోమహీపతిఘనాశనింబోల్ ♦ తనూభవులగతివినుచున్
అనూనతరమగుమనోవేదనం ♦ బునన్ మిగులవిలపించెన్॥

ఫీలు రాగము--ఆటతాళము.

అయ్యోదైవమయంతో యాపదబెట్టితి - వహహానిన్నేమం దును ॥౧॥ కన్నులెన్నోగల్గి గాంచుచుండెడినాడు - కన్నులడచిగ్రుడ్డి గాజేయదలచితివే ॥౨॥ సంతుగల్గినభాగ్యశాలిననుకొనునాడు - సంతోషమునుసీట నెంతలోగలిపితివి ॥3॥ సుతులదలచుకొనియేడ్చుటకానాప్రాణముల - వెతకికైకొనిపోక విడచిపోతివకటా॥

ఉ॥ పోతిరెనన్నిటందిగిచి ♦ పుత్రకులారమతొందుచోటికి

వీతనమోగ్రమఃఖమున ♦ నింకఃప్రవృత్తిరాయెందుఁగూలితో
గోతికిఁబాలుగావలసె ♦ గుఃపెడుబిడ్డలుగల్గియుండి హా
యీతఱివచ్చియెవ్వరును ♦ నేడుఁపుఁదీర్చుచువారులేరయో॥

వ॥ ఇట్లు మనోమహారాజు శోకింపఁ దచ్ఛోకాపనోదంబునకై వి ష్ణుభక్తిచేఁబంపఁబడి వైరాగ్యుండిట్లనియె॥

వైరాగ్యుఁడు॥ తండ్రీ మనోమహారాజ ! వగవకుము. నీవెఱుఁగని దేమున్నది చూఁడుము॥

ఉ॥ కల్పశతంబులాయువును ♦ గాంచినయింద్ర మునీంద్ర సిద్ధసం
కల్పులుబ్రహ్మముఖ్యులు జ ♦ గంబునవెందరోనష్టమైరి యీ
స్వల్పసుఖాధ్యమాయగఁ ♦ జచ్చుట పుట్టుటగాక శంతతా
నల్పసుఖంబుగల్గునె జ ♦ నంబులుశాశ్వతజీవవంతులే ? ॥

వ॥ తండ్రీ! స్నేహదోషంబుచే నిట్లుపలవించుచున్నావు. స్నేహమధి కమైనకొలఁదిని దుఃఖంబధికమగును, కనుకనే స్నేహము సర్వానర్థమూలకంబని పెద్దలుచెప్పుదురు. వినుము॥

చ॥ కలుఁగకయున్నయట్లైయిక ♦ కల్గరటంచొకకొంతదుఃఖముం
గలిగినసైనిశితుణము ♦ క్రైకడగాంక్షమహాప్రయాసమున్
వెలఁదులతోసుతాఖ్యులయి ♦ పిమ్మటవచ్చినఁబెద్దదుఃఖముం
కలుఁగఁగఁజేయుచుంద్రుసుఖ ♦ కారకులే! సుతులెన్నఁడేనియున్

వ॥ కావున నట్టిబారలమరువుము. “అచింతైవమహౌషధం” అని పె ద్దలుచెప్ప వినలేదే ? ॥

మనోమహారాజిట్లనియె॥ అయ్యా నీవుచెప్పినది నిజమే, అయిన ను నన్నీశోకంబు విడువఁజాలను. వారినేనెట్లుమరువఁగలను॥

గీ॥ కడుపునందుఁబుట్టి ♦ కనులముందుబెఱిగి

హృదయమునమనంచ ♦ రించువారి
ముద్దుమూటఁగట్టి ♦ ముచ్చటాడెడివారి
మరువఁగలఁడెయెట్టి — ఘనుఁడైన ॥

వైరాగ్యుఁడు॥ తండ్రీ ! భిన్నమమత్వంబు బాధించుచున్నది, దాని వదలితివేని యేసుఖము కలుఁగఁగలదు. చూఁడుము॥

గీ॥ మనదియనుకున్నచోదుఃఖ ♦ మునుఘటించు
కాదని వదలుకొన సుఖ ♦ కారిగాను
పాముతనదెందుఁగ అచిన ♦ వగచుఁగాని
యెదటిపూరలఁజంపిన ♦ నేడ్చుచున్నె ? ॥

వ॥ మనోమహారాజు—అయ్యా వారు నావారు కాదని పిలువక యెట్లుండగలను ?

తోడిరాగము—ఆదితాళము.

ఏలీల బాలుర మఱచెద ॥ఏలీ॥ ॥౧॥ చాలఁగవిందులు సలిపెడివేళను - లీలలతోఁబవ - లించెడివేళను ॥౨॥ హేల నుదావసి యుంచెడివేళను - బాలురఁబిల్వక ప్రాణములున్నే ? ॥

వైరాగ్యుఁడు. వ॥ తండ్రీ! నీవు వెట్టివానివలెనున్నావు, సుతులనఁగ నేమి ? సంసారమనఁగ నేమి ? మమకారమూడినచో నెవరెక్కడ నేమి ? అప్పుడు దుఃఖమెక్కడిది ? వినుము.

గీ॥ నాదియనుకొంట దుఃఖసం ♦ పాదిగాని
పుట్టివచ్చినదుఃఖంబు ♦ పొసఁగదెపుడు
శిరమున తయుబాధించు ♦ చెడ్డపేనుఁ
బట్టిచంపినదుఃఖమ్ము ♦ బుట్టుచున్నె ? ॥

దర్బారురాగము—అటతాళము.

ఏమిసంబంధం బెవ్వారికైన ॥ఏమి॥ నేమముతోఁగన — నిమిత్త

మాత్రమె ॥ఏమి॥ ॥౧॥ వారికివారల వీరికివీరలె - కారాకరకొరకు కష్టసుఖములకు ॥ఏమి॥ ॥౨॥ కోటియిల్లుదాటఁగ — బోయిరామరయును, కాటివరకెసుతుల్ — కదలినరలుధరుఁ ॥ఏమి॥ ॥౩॥ ఏకతరువుపైన — నేకపక్షులుగూడి - వేకువరాగానె — వెడల్లునువేనికవె ॥ఏమి॥

సీ॥ బాటనుగలసినబాటసారులు స ♦ భమునఁగలియు మేఘములు
నేటనుగలసినతరులనవచ్చుచు ♦ నేగుచుండ్రసభం గుకులు
జననీజనకులు బాంధవతనయులు ♦ సకలమైనతనవారు
దనదుకర్మవశులనుచుబుధులెఱిఁగి ♦ తామశోకముంగొనరు॥

కం॥ ఎందరుసుతులైరో నీ
కెందరుతలిదండ్రులైరో ♦ యెఱుఁగుదువే ? నీ
వెందరికిసుతుఁడవైతో
డెందమునకుస్థైర్యమిడ బ ♦ లిమి సుఖమిచ్చున్॥

వ॥ కావున స్థిరమనస్కుఁడవై దుఃఖము నడఁచికొనుము॥

మనోమహారాజు. వ॥ అయ్యా, నీవు నాకీయాపత్కాలంబునఁ గానుపించితివి, స్థైర్యముగలిగినచో దుఃఖములేకుండుట నిజమే, నాకదికలుఁగలేదు. అదికలిగెడియుపాయంబు నెఱిఁగియుంటివేని నాకనుగ్రహింపుము॥

వై॥ అయ్యా, అదియతిరహస్యము, అయినను నార్తులకుపదేశించుట దోషముకాదు. నీవిప్పుడుపదేశమునకర్హుఁడవైతివి, కావునఁ జెప్పెద వినుము॥

చ॥ స్మితముఖు - సత్కిరీటునత ♦ సీనసుమాభు - ముకుందునైనసం
గతశశభృత్కిరీటుస్ఫటి ♦ కప్రతికాశుమహేశునైన స
న్మతినిడివేసఖిందపన ♦ మాన్పెడిచల్లనిసీటిచెఱ్ఱువు

గ్గతిఁజనిముగ్గినట్లు నిర ♦ తంబునగాంచిసుఖంబుఁజెందుమా॥

ఇంతియగాక॥

గీ॥ పాపకర్ములరై నిన్ను ♦ బాధబెట్టి
చచ్చినట్టిసుతులపై వి ♦ చారమేల
నీకుసుఖంబబ్బువారి జో ♦ లెత్తకున్న
శాంతమునుబూనుమిఁకనైన ♦ స్వాంతరాజ॥

మనోమహా:—

మంజరి॥ ఆలిబిడ్డలనునందరిఁగోల్పడి ♦ హాయిగనేనెట్లుందుఁగా
చాలగదుఃఖమునుబొరలక నాకిఁక ♦ శాంతియేపగిదిఁ గలుఁగుఁగా
దరియవచ్చినావగవుమాన్పియో ♦ దార్చువారెవరుగలరు ?
కొఱమాలినమోఁడుగనుండిననను ♦ గూర్చిపలుకువారెవరు ?

వైరా॥ అయ్యయో. నీవట్లనుకొనఁదగదు. నిన్ను దేశములపాలుజే యించి యలయించెడి యానీపుత్రాదులు చచ్చిరికాని, నిన్నుఁదిరుగనీక సుఖపెట్టెడు నీపెద్దభార్యయగు నివృత్తియు జ్యేష్ఠపుత్రుఁడగు వివేకుఁడును మఱియు మేమందరము నుంగలము. నీవు మమ్మునందరిని పుట్టినతోడనే విడిచితివి. నీకొకవేళ మఱల దుఃఖముబొరలెనేని నన్ను దలచినమాత్రముననే యడఁగును. తక్కినవారందరును సుఖకారకులయ్యెదరు, మఱియు గృహస్థుండెప్పుడును తనయాశ్రమపద్ధతిని వదలఁ గూడదు. గావున నేను జెప్పినట్లుండి,

చ॥ శమ దమ హర్ష ముఖ్యబుధ ♦ సంతతితోడ నివృత్తిపత్నితో
యమనియమాదిమంత్రిని చ ♦ యంబులతోఁజతపిశకెప్పుడుఁగా
శ్రమమొకయింతలేకపని ♦ సత్సతితోడ వివేకు యౌవరా
జ్యమునను నిల్పుమయ్య విను ♦ మయ్య చిదాత్మ సదాభజింపుమా॥

వ॥ తండ్రీ నీవు వృద్ధుఁడవైతివి గాన రాజ్యంబును వివేకున కప్పగించి మఱియు నేకాంతంబున నివృత్తితో సుఖంబుగఁ గదలకుండుము నీవట్లుండుటచే॥

మ॥ ఒకఁడై సర్వవికారవిచ్యుతుఁడవై ♦ యున్నట్టిదేవుండు నీ
వికటోచ్చాలనవృత్తిభేదగతుఁడై ♦ విచ్ఛాయుఁడై యుండె నీ
వికనంచాలనమొందకున్న మలినం ♦ బెంతేనియుం లేనిస
న్మకురంబందునఁజంద్రుచందమున సం ♦ పూర్ణప్రభన్ వెల్గెదున్॥

మనో॥ వ॥ వత్సా ! వైరాగ్యా ! నిన్నెన్నిరోజులకుఁజూచితిని. నీవుచెప్పినమాటనిజమే, మిమ్మెప్పుడును దలఁచుకొనుటయైనలేదు, నీ వాక్యామృతంబు చేదుఃఖాగ్ని జల్లారెఁ ఇఁక నీవు చెప్పినట్లు చేసెదననియె

వ॥ ఇట్లు వైరాగ్యుండు మనోమహారాజును గదలకుండునట్లొడంబరచి వివేకునితో విన్నవించిన నావివేకుండంత తనభార్యయగు మతీదేవినిగప్పించి యామెతో నిట్లనియె॥

మ॥ వనితా ! మోహునువధించితిఁ ♦ బితయు నాస్వాధీనుఁడై యుండె
జీవునిబంధంబులనూడఁదీయఁదగు స ♦ త్పుత్రుండు జన్మించు గా
వున నేనియ్యెడ నేగియాయుపనిష ♦ త్పుత్రాంగనంగూడెదన్
నినుఁ బ్రార్థించెద నొక్కదాని వినుమా ♦ నీరేజపత్రేక్షణా ॥

గీ॥ నవఁగూడిననుచున ♦ సహ్యపడక
కోపగించకయుమాహ్యణను ♦ గుదురనీక
నీవుచెదరకకదలక ♦ నిలచియుండు
మిట్లొనర్చుటకోటివే ♦ లిడుటనాకు॥

వ॥ ఇటులఁబల్కి మతీదేవిని గదలకుండునట్లొడంబరచెనంతట॥

మంజరి॥ వెలయజీవుబంధమ్ముఁబోనడుప ♦ విష్ణుభక్తియోచించి

సలలితపావనభగవద్గీతోపని ♦ షద్దేవినిరప్పించి
ధ్యానయమనియమాదులశాంతిశ్రద్ధల ♦ ననుకూలలఁగాఁబించెఁ
క్రమముగనా దేవికిఁ వివేకునకు ♦ ఘటనగల్గఁజేయించెఁ॥

వ॥ అంతఁ గొన్నిదినంబుల విష్ణుభక్తి మహాదేవి, వివేకుని మఱియు గర్భవతియగు నుపనిషద్దేవిని వెంటఁబెట్టుకొని జీవునియొద్ద కరిగి యుపనిషద్దేవితో నిట్లనియె॥

విష్ణుభక్తి॥ వ॥ దేవీ ! పరమేశ్వరస్వరూపుండగు నీజీవుండు తనస్వరూపము దానెఱుంగక భ్రాంతుండై యున్నాఁడు, కావున నీతనికిఁ దత్త్వముబోధించి తననెఱుఁగునట్లు జేయుము అనిన నుపనిషద్దేవి జీవునితో నిట్లనియె॥

కం॥ జీవా ! యీమర్త్యగల,
సావాసము చేయనుపని ♦ షద్దేవి నిన్న
న్నీవు మఱచితివి గావున
నీవేళను వచ్చినార ♦ మెచ్చరిగించుటకై॥

వ॥ అనిన జీవుండిట్లనియె, తల్లీ ! నమస్కారము. నేనునిన్నెప్పుడు జూచితిని? ఇన్నాళ్లనుండియు నెక్కడనుంటివి ? చెప్పుము ॥

ఉపనిషత్తు॥ వ॥ తండ్రీ ! నీవునన్ను ద్వాపరాంతమువరకు విడువక యేయుంటివి. పిమ్మట కామక్రోధాదుల దుస్సాంగత్యముచే నన్నుఁ గనుఁగొనవైతివి. మహామోహుని ప్రోత్సాహమునలన నన్నెందరెందరో యెన్నెన్నిబాధలఁ బెట్టిరి, ఆవృత్తాంత మెఱిఁగించెద. వినుము

హిందుస్తాని జోడి—ఆటతాళ

వసుధావరసా - బాధలవినుమా ॥వసు॥ అసదృశమ్ముగనన్ను

కలఁచుకొంచిరెందరో ॥వసు॥ ॥౧॥ దేవశూన్యములగు-దేవాలయముల-భావముదెలియక - పామరమతులై ॥వసు॥ ॥౨॥ పసులగొడ్లలో - బహుమతములలో - నిమ్నమైనవారునా - హృదయమెఱుంగక ॥వసు॥ ౩॥ తత్త్వముదెలియక - తప్పుడర్థములల్లి - సత్త్వము విడనాడి - జాలి దేలించిరి ॥వసు॥

వ॥ నేనిట్లు బాధలనొంది యొందిపోవుచుండఁగా విద్యాస్వరూపిణులగు కొందరు సుందరులు గానుపింప వారైన నానిజమెఱుంగకుందురా ! యని వారలదరిజేరి నేనిట్లంటిని సోదరులారా ! ॥

ఒక్కఁడై రెండవవాఁడులేని పరమేశ్వరుని మీరెఱుఁగుదురా ?

వ॥ అనియిట్లు నేనడుగఁగా వారెఱుంగకుండుటయేగాక కోపించుచు వారన్నమాటల వినుము॥

సీ॥ కర్తయొక్కండు బో ♦ కర్మమొక్కఁడనన్యాన్య
మలవడదనితెల్పె ♦ యజ్ఞవిద్య
యొకఁడూగకుండు వే ♦ లోకముసర్వమునొంచు
మఱి కాయదనితెల్పె మీ ♦ మాంసవిద్య
సత్కర్మమే ముక్తి ♦ సాధనంబాత్మ వి
జ్ఞానంబుకాదనె ♦ గర్మవిద్య
పరమాణువులె జగ ♦ ద్భవహేతువులు నిమి
త్తంబీశ్వరుండనెఁ ♦ దర్కవిద్య॥

గీ॥ ఆత్మమద్వైతమక్రియ ♦ మనియెఱుఁగక
నాదుతనువెల్ల ఛిన్న భి ♦ న్నములు జేసి
హారముల్ద్రెంపి వెండ్రుకల్ ♦ జీరి యీడ్చి
పలిపినట్టికష్టంబులఁ ♦ దెల్పవశమె॥

వ॥ ఇట్లవస్థలనొందఁ బిదప గీతాదేవి నాయాథార్థ్యఁ మెఱిఁగి బాధ లఁబోనడుప నీవిష్ణుభక్తి మహాదేవిగారి యనుగ్రహంబునలన వివేకదర్శనంబుజేసి ధన్యునై నీబంధముబోనడుచుటకై మేము నీసన్నిధికి వచ్చితిమి గావున॥

సావేరిరాగము--ఆటతాళము.

తెలియుమా - నీవునీరూపము ॥తెలి॥ ॥౧॥ తెలియుమానీస్వ రూపంబును - గలియుమాయీశ్వరునియందున - నలఘుమాయాకృత్యములురా - పాగులఖిలంబనుచు ; జీవా ॥తెలి॥ ॥౨॥ అలఘుబ్రహ్మేంద్రాదులనునా - యందుగల్పనజేసెమాయా - లలనయని, కల్పితముసూర్యుని - జలదమట్లంటదని, జీవా ॥తెలి॥ ॥౩॥ నేనెయీశుడనైతిజ్ఞానా - జ్ఞానములునాకులేవనుకొను - మైననజ్ఞానమా ; నాత్ముండెవ్వటయొకటిదక్క-జీవా ॥తెలి॥ ॥౪॥ తోయములమునిగిరెల్లేగిన - దోషమేపెనగొనెడిగతినా - మాయనినుబెనగొనుచుండానిని - బాయుమా ; యద్వయుడవౌదువు ॥తెలి॥ ॥౫॥ ఒక్కతెజ్ఞానరూపముగా - నొక్కతెమోహరూపముగా-నొక్కతెచిత్రరూపముగా - జిక్కపెట్టుసుమాయ ; జీవా ॥తెలి॥

ఉత్సాహవృత్తము॥
స్వయంప్రకాశుఁడద్వయుండు ♦ స్వచ్ఛమాయయందుఁ జొ
చ్చియీశుఁడై యవిద్యఁజొచ్చి ♦ జీవరూపమొందిన
ట్టియాత్మమూర్తివైననీకి ♦ డెల్ల భుజింపనున్న ముల్
జయింపగానవిద్యనీవె ♦ శాశ్వతుండవౌదికల్॥

వ॥ జీవా ! నీకామాయాస్వరూపంబుఁ జెప్పెదవినుము॥

మంజరి॥ మాయకర్మరూపిణినినువిడువదు ♦ మానితేఁగర్మమునననిఁబాయ ; దెపుడుసత్కర్మంబునువిడు ♦ పనిముజ్ఞానమిడుఁ గానఁ జ్ఞానదయుఁడవీవుగాఁగఁగర్మము ♦ హేయముగానెనినువిడుచుఁ దానపుంసకుండని తెలిసినచోఁ ♦ దరుణివిడుచుచందమునన్॥

వ॥ తండ్రీ! జీవా! త్రిగుణాత్మికయగు నామాయ పరమేశ్వరుని దనయందుఁ బ్రతిఫలింపఁజేసికొని వానికి నీశ్వరత్వంబును, రజోగుణమునందుఁ బ్రతిఫలింపఁజేసికొని జీవత్వంబును, తమోగుణంబునఁ బ్రతిఫలింపఁజేసికొని జగంబును, గల్పింపగా నీకాజగంబు భోగ్యపదార్థంబయ్యె. అందుచే నీవు జగద్భోగలోలుండవై కించిద్జ్ఞత్వంబున నప్పరమేశ్వరుని మఱచితివి. ఈశ్వరుండు సర్వజ్ఞత్వంబున జగద్భోగవిరహితుండై యప్పరమేశ్వరుని గొలుచుచుఁ బరమానందంబు నొందుచుండె. ఏలనన. రజస్తమోగుణరూపంబగు నవిద్య చీఁకటివంటిదిగావునఁ దానిలోఁజిక్కి నీవాపరమేశ్వరునెఱుంగక బాధనొందుచుంటివి. సత్వరూపమగు మాయ స్వచ్ఛముగావున నందలి యీశ్వరుఁడు తామరాకునీటియందున్నను నీటినిగలియనియట్లు మాయకులోఁబడక దానివశపఱచుకొని బాధలేకయుండె. ఒకదీపమే యద్దములలోఁ బ్రతిఫలించినట్లు మాయుపాధులలోనున్న పరమేశ్వరుఁడొక్కఁడె. కరచరణాదులు మనోబుద్ధ్యహంకారములు నుపాధియనంబడు. అట్టియుపాధియే నేననియనుకొనుట భ్రాంతి. దానినేవిడువవలయు అట్లువిడుచుటయే మాయనుజయించుట. భ్రాంతినివిడుచుటయెట్లందు వేని ; భోగరూపంబగు జగంబు నసారంబుగానెఱింగి, నిత్యానందపరిదానచతురుండగు నీశ్వరునిభజించుచు, నాతనియనుగ్రహంబున జగద్భోగవిముఖుండవై యుపాధియందలి యభిమానంబును విడచి పరిపూర్ణత్వంబు నొందెదవు. అదియే తురీయావస్థ. అదియేసమాధి. అదియేజీవన్ముక్తి. అట్లు ద్వితీయుండవైతివేని యవాఙ్మనసగోచరమగు నిర్వికల్పకసమాధియగును. అదియే విదేహకైవల్యము. అదియే తురీయాతీతము. అదియే పరమార్థము : ప్రమాణము, "ననిరోధోనచోత్పత్తిర్నబంధోనచసాధకః నముముక్షుర్నవైముక్త ఇత్యేషాపరమార్థతా" ఇట్టిజ్ఞానముగలుగుటకు బహుజన్మ పుణ్యపుంజపరిపాకమువలనఁ గలిగిన బ్రహ్మాత్మైక్యస్వరూపమగు దృఢలక్ష్యమేకారణము. వినుము

సీ॥ పరలక్ష్యముచేత ♦ నేకదాడెందంబు
డింఫదంగఁజేసియా ♦ నందపమట

యేకలక్ష్యముచేత ♦ నేకదాసదసద్వి
లక్షణమోక్షస్థ ♦ లంబుఁగనుట
యేకలక్ష్యముచేత ♦ నేకదావిజ్ఞాన
రూఢుఁడై ప్రజ్ఞాన ♦ రూపుఁడగుట
యేకలక్ష్యముచేత ♦ నేకదాదివ్యదృ
ష్ట్యాదికాఖిలమహి ♦ మాఢ్యుఁడగుట॥

గీ॥ యేకలక్ష్యంబుచేతనే ♦ యెఱుకఁబడక
తెలియఁదగువస్తుతత్వంబుఁ ♦ దెలిసికొనుట
యేకలక్ష్యంబుతోసాటి ♦ నెనయనట్టి
ఘనతరంబగుదివ్యసా ♦ ధనము గలదె? ॥

వ॥ కావున నీకట్టిలక్ష్యంబు గుదురుటకై చతుర్వర్గప్రదాతయగు నీశ్వరునినైన భజింపుము. లేక యీశ్వరునకు నిత్యానపాయినియు, దుర్ఘటకార్యకారిణియు, జ్ఞానస్వరూపిణియునగు మాయామహాదేవినైనను భజింపుము. కృతార్థుఁడవయ్యెదవు ఇప్పుడు॥

గీ॥ కామమోహప్రవృత్త్యాది ♦ కలితుఁడగుచు
నామనోరాజునిన్నట్లు ♦ లలయఁజేసె
నీవివేకనివృత్తుల ♦ నెనసియున్న
నామనోభావుఁడెనీకు ♦ హాయిఁజేయు॥

వ॥ నీయజ్ఞానాంధకారమడంచు నీవివేకమహారాజు చంద్రునెడబాయకుము. మఱియు॥

మంజరి॥ భ్రాంతిచేతఁద్రాడునుగన్గొని స ♦ ర్పంబనితలచినలీలన్
సంతతమును బ్రహ్మస్వరూపమును ♦ జగమనితలచెదుచాలన్
కర్మమునను గల్గినదేహాది వి ♦ కారంబునవిట్లయ్యెన్
నిర్మలరూపంబద్దముచేత న ♦ నేకవిధములగుచాయన్॥

వ॥ మఱియు సగుణేశ్వరుని లక్షణంబులన్నియు నీయందుగలవు చూచుకొనుము॥

సీ॥ జననస్థితిలయంబు ♦ లను వందనీయుండె
యుండుటమూర్తిత్ర ♦ యుండవీవె
జ్ఞానరూపంబున ♦ సర్వమందుననిండి
కొనుటసర్వవ్యాప ♦ కుండవీవె
సర్వమ్మునీయందు ♦ సర్వమందీవుంట
నాధారమాధేయ ♦ మైతివీవె
యాద్యంతశూన్యకా ♦ లాదులెల్లనెఱింగి
యుంటనాద్యంతశూ ♦ న్యుండవీవె॥

గీ॥ యన్నియుండుటసగుణుఁడ ♦ వైతివీవె
యన్నివదలిననగుణుఁడ ♦ వౌదువీవె
యింద్రియాద్యభిమానంబు ♦ నెల్లవిడువ
సచ్చిదానందరూప సం ♦ గతుఁడవీవె॥

వ॥ అట్లు నిర్గుణుండవౌటకును వెనుకజెప్పిన యేకలక్ష్యమే సాధనము, ఇదియే యమనస్కరాజయోగము.

గీ॥ ఆప్తవాక్యలక్షణరజ్జు ♦ వైనకరణి
నాత్మనిస్వరూపమగుసుమీ ♦ యఖిలజగము
శివుఁడవౌదువునిజముగా ♦ జీవనీవు
పరమగురుఁడుపదేశింప ♦ భ్రాంతివదలి॥

వ॥ అందుకునీకుఁ బరిపూర్ణలక్షణంబగు నేకభావన నెఱింగిచెద వినుము. అందుచే నీవుకల్పితములగు జీవత్వేశ్వరత్వంబులనడచి యభేదరూపుండవయ్యెదవు॥

గీ॥ నిఖిలమును జేసెనెయనిమైన ♦ నిశ్చయింపు
మఖిలమునుగానటంచైన ♦ నాత్మ నమ్మ
మనుకొనుటగాదు నీక్రమ ♦ మ్మైనవేని
కలఁచుచుండు పునరావృత్తి ♦ గలుఁగదయ్య॥

వ॥ తండ్రీ నీకా పరమేశ్వరుని మాయారహితస్వరూపం బెఱింగించెద లెస్సగ వినుము॥

గీ॥ పుట్టినమసినసంకల్ప ♦ మనకుఁగలుఁగఁ
జోవు దానికినడుమ సం ♦ పూర్ణమగుచు
నెద్దియును గానరాకుండి ♦ యెసఁగునట్టి
తత్వ మెద్దియు పరమేశ ♦ తత్వమదియ॥

వ॥ ఇట్లు దెలిపిన యుపనిషద్దేవీ ప్రబోధవాక్యంబులఁ బరిశీలించి యనుభవానురూపంబులగుటచేఁ బరమానందంబు నొంది జీవుం డిట్లనియె॥

పూరికళ్యాణి--ఆదితాళము.

తలిదండ్రులారా - దైవములారా ॥తలి॥ చెలిమిమీఱఁగబోధ చేగ్రుతార్థుడనైతి ॥తలి॥ ॥౧॥ రాగద్వేషాదితరంగములడంగ-బాగుగామమత్వ - భ్రమలెల్ల గ్రుంగ ॥తలి॥ ॥౨॥ ఘనదారపుత్ర - గ్రాహములుడుల్లె - పనులముంచు తృష్ణా - వర్తములు జెల్లె ॥తలి॥ పరమఘోరసంసార - వార్ధి దాటుటకు-స్థిరవిష్ణుభక్తి - దేహనావయయ్యె ॥తలి॥

వ॥ జీవుండిట్లు పలికిన విని. తండ్రీ, నీకిప్పుడు విద్యానందంబు గలిగెఁగాని యీశ్వరత్వంబు గలుఁగలేదు; ఏలనన. శిథిలప్రయత్నుండయ్యును నహంకారుఁడు ఏడువలేదు, నీకు సర్వబంధంబులఁ గలిగించిన మామనో మహారాజును శాంతునిజేసి వశపరచితిమి, ఈతండిప్పుడు

నివృత్తిసహితుండయ్యెఁగావున నీకు సుఖకారకుండయ్యెడును, నీకఖండానందము గలిగించెడి మహాత్ముఁడీ వివేకమహారాజుచేత ననుగ్రహింపఁబడి నాగర్భంబున నున్నాఁడు. ఇక శీఘ్రమములో జనింపఁగలఁడు, తజ్జననంబునకై మమ్మెడబాయకుండి యీశ్వరునారాధింపుము. అనియిట్లు తెలిపిన సంతవివేకుండు పరమగురుత్వంబు వహించి సంకర్షణవిద్యామహిమంబుచే భ్రాంతిమయపులను సంకెలలవిడఁదీసిన తత్క్షణంబ॥

మ॥ హృదయగ్రంథివిభేదనుండు బహుసం ♦ శ్లిష్టజ్ఞేయతత్వస్థితి
ప్రదుఁడు చ్ఛేదనచకర్మమూలదహన ♦ ప్రారంభుఁడద్వైతసం
గ్రథనాధ్యంబురుసంశయచ్ఛిదుఁడు బ్ర ♦ హ్మానందుఁడన్ పుత్రకుం
డుదయించెన్ సుఖరూపుఁడద్వయుఁడుదా ♦ నుద్దీప్తితో వెల్గుచున్

మంజరి॥ తలఁపనవాఙ్మానసగోచరుఁడా ♦ తనయుండుద్భవమంది
యలజీవునకు నుపాసాత్కరింప ♦ నాతండచ్చెరువంది
యంధకారబంధుర భవకూపం ♦ బఫుడెవిడఁగప్పై కెక్కన్
అంధతవదలినవాని పగిది బ్ర ♦ హ్మానందము నందెఁగ్రుక్కెన్॥

గీ॥ స్థూలమును సూక్ష్మతమమును ♦ డింద్రియములు
జేరనవశంబు సద్ధాంత ♦ పారమార్థిక
కస్వరూపంబు నిత్యంబ ♦ కలుషమట్టి
చిద్విలాసస్థలము జేరె ♦ జీవుఁడపుడు॥

తదనంతరంబ:—

గీ॥ దీపమందునఁగలసెడి ♦ దీపమట్టు
లామహాత్ముండు జీవుని ♦ యంగుఁగలియు

పరమసదసద్విలక్షణ ♦ త్వంబు నొంది
యద్వితీయమహాజ్యోతి ♦ యగుచు నొప్పు॥

వ॥ ఇట్లు జీవుండు జీవత్వంబు వదలి యనిర్దేశ్య, నిరంజన, నిర్వికల్ప నిత్య, సత్య, శుద్ధ, నిర్వికార, నిరాఖ్యాతుండై, కేవలత్వంబు నొందె నప్పుడు॥

హంసధ్వని రాగము—ఆది తాళము.

ఆనందమానందమానందము - బ్ర॥ హ్మానంద॥ ఆనందాతీతమై నదేమియు లేదు ॥ఆ॥ ॥౧॥ లేదు పుణ్యము పాపము - లేదు కర్మము ఫలము - లేదు సత్వాంత్వభానంబు లేదు - కేవలమౌ ॥ఆనం॥ ॥౨॥ లేదు నామము రూపము - లేదు లేకుండుటయు - లేదు యీశ్వరత్వంబు - లేదు జీవత్వము లే ॥దానంద॥

గీ॥ విష్ణుభక్తి మహాదేవి ♦ విమలశక్తి
నంగ వేదాంత శ్రుతిస్మృతుల్ ♦ సద్గురుశ్రద్ధ
కార్యసాధకమైయుండి ♦ కారణముగ
జీవుడు శివత్వమందెను ♦ చిత్తుడగుచు॥

మంగళహారతి - సురటి రాగము - ఆది తాళము.

ఆనందరూపమున - నానందమొందుచుండు - నానందదాయకునకు మంగళం॥ బ్రహ్మానందదాయకునకు మంగళం॥ సర్వము తానెయగుచు - సర్వము గాకయుండు - సర్వాంతర్యామికిదె మంగళం - ॥బ్రహ్మానంద॥ సదసద్విలక్షణునకు - సచ్చిదానందునకు - సాంబసదాశివునకు మంగళం ॥బ్రహ్మానంద॥

ద్విపద, పంచచామర, గీత, కంద, మణిగణనికర, మదనవిలసితా, రథచంద్రిక, లాలి, జోలై, లాదివిశిష్ట గర్భకవిత్వ కాంత్యాని యమవిశిష్ట చిత్రకవిత్వభానమానసీసము॥

సీ॥ పరమానవవితాన । వరదానపరమాన ❋ ఘనమానసపమాన । గానమాన
యరిదానవసుదాన । పరవితానపర మేన ❋ హితయానపవమాన । పీనయాన
గురుహీనకృతినూన । పరుషానదనిదాన ❋ బలహీనకరిఘన । ప్రాణదాన
స్ఫురితానకవితాన । భుజగేనకులయాన ❋ మతిమానయుతమాన । మానితేన॥

గీ॥ కనకనయనహననచణ । ఘననరహరి ❋ వనదనిభతను నగవర । భరణయనిశ
సనకనుతపదభువనని । జలశయనహరి ❋ మనుముమనవినిదయనిక । గనుమురమణ॥

మాలిని॥ సనకహృదయదీపా ♦ సచ్చిదానందరూపా
వినిహతమునిపాపా ♦ వేదవేద్యస్వరూపా
యనుభవదృఢగమ్యా ♦ యాశ్రితానూనసౌమ్యా
జనగణనుతపుణ్యా ♦ స్వచ్ఛచేతశ్శరణ్యా॥

గద్య.

ఇది శ్రీపరమేశ్వరకరుణాసమాసాదితచతుర్విధకవితాధౌరేయ
ములుకుట్లవంశపయఃపారావారరాకాసుధాకరకృష్ణ
బ్రహ్మమనీషితనూభవ సుధీజనవిధేయ శతావ
ధాని వేంకటకృష్ణనామధేయ ప్రణీతం
బైన శ్రీచిద్విలాసబ్రహ్మ
నందాభ్యుదయము

సంపూర్ణము.

శ్రీ పరమేశ్వరార్పణమస్తు.

END OF
TITLE